




# విజయభాను







విశాఖపట్నం, గురువారం 27-08-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 302 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## వ్యవసాయోత్పత్తుల ఎగుమతులను

# ప్రోత్సహించాలి

### స్థాయీ సంఘం నివేదికలో ప్రభుత్వానికి కీలక సిఫార్సులు

### ప్రధాన సిఫార్సులను మీడియాకు వివరించిన ఛైర్మన్ వి.విజయసాయి రెడ్డి



న్యూఢిల్లీ, : దేశంలో వివిధ వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులతో పోలిస్తే ఎగుమతులు నామమాత్రంగానే ఉన్నాయి. దేశం నుంచి ఎగుమతి అయ్యే సరుకులతో పోల్చుకుంటే వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి సగటున 1 శాతం కూడా ఉండటం లేదని వాణిజ్యానికి సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం నివేదికలో వెల్లడైంది. వ్యవసాయోత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించాల్సిన తక్షణ అవసరం ఉన్నట్లు కమిటీ అభిప్రాయపడింది. అందుకోసం తీసుకోవలసిన చర్యలను వివరిస్తూ స్థాయీ సంఘం 154వ నివేదికలో ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వ్యవసాయ, మత్స్య, ప్లాంటేషన్, కొబ్బరిపీచు, పసుపు ఉత్పాదనల ఎగుమతులపై స్థాయీ సంఘం జరిపిన అధ్యయనం, సిఫార్సులకు సంబంధించిన 154వ నివేదికను బుధవారం ఢిల్లీలో స్థాయీ సంఘం ఛైర్మన్ వి.విజయసాయి రెడ్డి

తరువాయి 2లో..



వ్యవసాయోత్పత్తులు, మత్స్య, ప్లాంటేషన్, కొబ్బరి పీచు, పసుపు ఉత్పత్తుల ఎగుమతులకు సంబంధించి వాణిజ్య శాఖకు చెందిన పార్లమెంటరీ స్థాయీ సంఘం ఆమోదించిన 154వ నివేదికను స్థాయీ సంఘం ఛైర్మన్ వి.విజయసాయి రెడ్డి బుధవారం ఢిల్లీలో రాజ్యసభ అధ్యక్షులు ఎం.వెంకయ్య నాయుడుకు సమర్పించారు.

## ఏపీ సర్కారుకు మరోసారి ఎదురుదెబ్బ



దిల్లీ: ఏపీ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో మరోసారి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. పాలనా వికేంద్రీకరణ, సీఆర్డీఏ రద్దు చట్టాలపై ఏపీ హైకోర్టు ఇచ్చిన స్టేటస్ కో ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పిటిషన్ పై విచారణ చేపట్టిన జస్టిస్ అశోక్‌భూషణ్ , జస్టిస్ ఆర్.సుభాష్‌రెడ్డి, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థనను తోసిపుచ్చింది. హైకోర్టు విచారణ చేస్తున్నందున ఈ దశలో జోక్యం చేసుకోలేమని తెలిపింది. మూడు రాజధానుల వ్యవహారంపై గురువారం నేడు హైకోర్టులో విచారణ ఉన్నందున తమ వద్దకు రావడం సరికాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. నిర్ణీత గడువులోపు హైకోర్టులో విచారణ ముగించేలా ఆదేశించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా... ఫలాన గడువులోపు విచారణ ముగించాలని తాము ఆదేశించలేమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈకేసును హైకోర్టు త్వరగా పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్టు ధర్మాసనం పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం వాదనలపై న్యాయవాది నారీమన్ అభిప్రాయాన్ని ధర్మాసనం ప్రత్యేకంగా

తరువాయి 2లో..

## డీప్ కోమాలోకి ప్రణబ్ ముఖర్జీ

న్యూ ఢిల్లీ : మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆరోగ్య పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తోంది. తాజాగా ఆయన తీవ్ర (డీప్)కోమాలోకి వెళ్లిపోయారని, వెంటిలేటర్ మద్దతుతో కృత్రిమ శ్వాస అందజేస్తున్నామని ఆర్మీ రీసెర్చ్ అండ్ రెఫరల్ దవాఖాన బుధవారం తెలిపింది. మెదడుకు శస్త్రచికిత్స జరిగిన తరువాత కరోనా సోకడంతో 16 రోజులుగా ప్రణబ్ దవాఖానలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే.

ప్రస్తుతం ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ ఉండడం వల్ల ప్రణబ్‌కు చికిత్స అందజేస్తున్నామని, నిన్నటి నుంచి ఆయన మూత్రపిండాలు కూడా క్షీణిస్తున్నట్లు కనబడుతోందని వైద్యులు తెలిపారు.



ఆగస్టు 10న ప్రణబ్‌కు అత్యవసర శస్త్రచికిత్స జరిగిన తరువాత ఆయనకు కరోనా సోకింది. అప్పటి నుంచి ఆయన ఆరోగ్య స్థితిలో ఎలాంటి మార్పు ఉండడం లేదు.

## సమస్యల సత్వర పరిష్కారానికే సచివాలయాలు

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



మధురవాడ : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం విశాఖ శిల్పారామంలో సచివాలయం, వార్డ్ సిబ్బంది వాలింటర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ముందుగా మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో మంత్రి మాట్లాడుతూ దేశంలోని ఎక్కడా లేని విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి సమస్యల సత్వర పరిష్కరంకోసం సచివాలయ వ్యవస్థ ను ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రభుత్వ పథకాలను వాలింటర్స్ ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు. వాలంటీర్లు సంక్షేమ పథకాలు ప్రజల వద్దకే చేరేందుకు వారధులుగా పనిచేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నూతనంగా 4 లక్షల ఉద్యోగాలు కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కె దక్కుతుందన్నారు. ఆయన పాలనలో ఎలాంటి వివక్ష లేకుండా రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికితే తక్షణమే చర్యలు తీసుకుంటామని, లంచం తీసుకోవటం లంచం ఇవ్వటం నేరమేనని చెప్పే, 'దిశ' తరహాలో అసెంబ్లీలో బిల్లు

తరువాయి 2లో..

## ఐదేళ్ల బాబు పాలనలో విధ్వంసం

- ప్రజా జీవనంలో లేని వ్యక్తి రాజకీయాల్లో ఉండటానికి అర్హుడేనా
- కలల ప్రపంచంలో చంద్రబాబు.. ఇక మిగిలింది రాజకీయ సన్యాసమే
- జగన్ పాలన బ్రహ్మాండంగా వుందని టీడీపీ వారు కూడా అంగీకరిస్తున్నారు.
- అమరావతిలో తన బినామీ ఆస్తుల విలువ తగ్గిపోతోందనే బాబు ఆవేదన
- పక్కరాష్ట్రంలో వుండి ఏపీలో కరోనా పై బాబు ఆందోళన చెందడం విడ్డూరం
- చివరికి తన కులానికి కూడా చంద్రబాబు అన్యాయం చేస్తున్నాడు
- అయిదేళ్ల చంద్రబాబు పాలనలో అన్ని వ్యవస్థలు కుళ్ళిపోయాయి
- మంత్రి కొడాలి నాని ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పాలి.
- ప్రభుత్వ సలహాదారు (ప్రజావ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.



తాడేపల్లి : రాష్ట్రంలో వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం విధ్వంసం సృష్టిస్తోందన్న ప్రతిపక్ష నేత చంద్రబాబు.. ఆ విధ్వంసం ఎక్కడ జరిగిందో చూపించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజావ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైయస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ. దోపిడీ కోసం చంద్రబాబు సృష్టించుకున్న స్వప్నాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్ విధ్వంసం చేసి వుండవచ్చని, ప్రజలకు సంబంధించింత వరకు ఆయన చేస్తున్న ప్రతి పనిలోనూ ప్రజాసంక్షేమం, అభివృద్ధి ముడిపడి వున్నాయని పేర్కొన్నారు. చంద్రబాబుకు అ

తరువాయి 7లో..

### వ్యాపారం పైనే కాదు... ప్రజల బాధను చూడండి...

### లోన్ మారటోరియంపై

## సుప్రీంకోర్టు ఆగ్రహం

ఢిల్లీ: కేంద్రప్రభుత్వంపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు బుధవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. లోన్ మారటోరియానికి సంబంధించిన ప్రజలను బాధను కూడా దృష్టిలో ఉంచుకోవాలని తెలిపింది. కరోనా నేపథ్యంలో ఆర్బీఐ ఇచ్చిన వెసులుబాటు లోన్ మారటోరియం కాలానికి వడ్డీని మాఫీ చేయవచ్చా లేదా మారటోరియం కాలంలో వడ్డీపై వడ్డీని మాఫీ చేయవచ్చా అనే అంశంపై కేంద్రం నిర్ణీత సమయంలో సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిని వ్యాపార కోణంలో మాత్రమే ఆలోచించవద్దని, ప్రజల బాధను కూడా పట్టించుకోవాలని సుప్రీం కోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది.

ఈ సమస్య కరోనా నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విధించిన లాక్ డౌన్ వల్ల కలిగిందని పేర్కొన్నది. యూనియన్ ఆఫ్ ఇండియా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక ఉన్నట్లుగా కనిపిస్తున్నదని అత్యున్నత న్యాయస్థానం మండిపడింది. దీనిని వ్యాపార పరంగా మాత్రమే ఆలోచించవద్దని, రిలీఫ్ అవసరమని పేర్కొన్నది. కరోనా-లాక్ డౌన్ నేపథ్యంలో లోన్ మారటోరియాన్ని కేవలం బిజినెస్ కోణంలోనే ఆలోచించడం సరికాదని ప్రజల ఇబ్బందులు పరిగణలోకి తీసుకోవాలన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ యాక్ట్(డీఎంఏ) కింద లోన్ మారటోరియం

తరువాయి 2లో..

# శ్రద్ధాంజలి



జననం : 01-01-1945

మరణం : 17-08-2020

## కీ॥ శే॥ గుత్తా ప్రభాకర్ చౌదరి గారు

కార్యదర్శి : రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి., మాజీ డైరెక్టర్ : ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

మెంబర్ : జెడ్.ఆర్.యు.సి.సి., ఈస్ట్ కోస్ట్ రైల్వే

అనునిత్యం కుటుంబ శ్రేయస్సుకై పాటుపడే మీరు మా నుండి దూరమైనందుకు చింతిస్తూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

అల్లుడు : గొట్టిపాటి సుధాకర్ కుమార్తె : శశి కుమారి

మనుమలు - మనుమరాళ్లు :
జి.వి.యస్. సుధీర్ - ఝాన్సీ
జి.వి.యస్. సునీల్ - గెష్మాంజలి
ప్రభాకర్ చౌదరి- తేజస్వి

మునిమనుమలు , మనుమరాళ్లు :
స్నేహిత్
తుష్యంత్, సాష్టిక
అష్వత్

అల్లుడు : చింతపల్లి వి.ఆర్.కె. ప్రసాద్ కుమార్తె : పుష్పలత

మనుమడు, మనుమరాలు : చింతపల్లి వివర్ధన చౌదరి - వినీల చౌదరి

పెద్దకర్మ : తేది. 27-8-20 గురువారం కశింకోట మండలం, బయ్యవరంలో గల ప్రమీలా గార్డెన్స్ నందు (కుటుంబ సభ్యుల సమక్షంలో మాత్రమే ) జరుగును.

# రైతాంగానికి యూరియా కొరత ఉండరాదు

### - అధికారులకు స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ జె.నివాస్

శ్రీకాకుళం : జిల్లాలోని రైతాంగానికి ఎట్టిపరిస్థితిల్లోనూ యూరియా కొరత ఉండరాదని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులకు స్పష్టం చేసారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ వ్యవసాయానికి సంబంధించి రైతులకు అవసరమైన ఎరువులు పుష్కలంగా ఉన్నాయని, ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ, మార్కెఫెడ్ సమన్వయంతో పనిచేసి జిల్లాలోని రైతాంగానికి యూరియా కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టర్ బంగ్లాలో రైతాంగానికి యూరియా, విత్తనాలు సరఫరాపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 23,059 మెట్రిక్ టన్నుల ఎరువులు లభ్యంగా ఉన్నాయని, ఇంకా అదనంగా కావలసిన యూరియాను తెప్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. తొలుత వ్యవసాయ , మార్కెఫెడ్ శాఖల అధికారులు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.



జిల్లాలో రోజు విడిచి రోజు యూరియా నిల్వలు రప్పిస్తున్నామని, నాలుగు మండలాలను ఒక యూనిట్ గా విభజించి 200 మెట్రిక్ టన్నుల నిల్వలను ఆయా చోట్ల అందుబాటులో ఉంచినట్లు వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఎప్పటికప్పుడు ఆయా స్లాట్ అలాట్మెంట్ లను వ్యవసాయాధికారులు పర్యవేక్షిస్తున్నారన్నారని, జిల్లాలో ఆగష్టు మాసాంతానికి 18,000 టన్నుల యూరియా అవసరం ఉందని, ప్రస్తుతానికి 11,698 టన్నుల నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిలో మూడు వేల టన్నులు ప్రైవేటు ట్రేడర్స్ వద్ద విక్రయానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఈ 10 వేల టన్నులే కాకుండా ఈ నెలాఖరుకు మరో 18 వేల టన్నులు అవసరం ఉంటుందని, అవి సరైన సమయంలోనే జిల్లాకు రానున్నట్లు తెలిపారు. యూరియా తో పాటు డిఎపి 6,400 టన్నులు, ఎంవోపి 2,133 టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 3,488 టన్నులు, ఎస్ ఎస్ పి 1,659 టన్నుల నిల్వలు జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా రైతాంగం వినియోగిస్తున్న ఎరువుల అంచనా ప్రకారం దానిని పరిగణలోకి తీసుకొని లక్ష్యాన్ని నిర్దేశించామని తెలిపారు. 7,500 మెట్రిక్ టన్నుల ఐపిఎల్ ,వెయ్యి టన్నుల స్పీక్, వెయ్యి టన్నుల కోరమండల్ ఎరువులు సిద్ధంగా ఉన్నాయని, ఎరువులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు గాను తనిఖీ బృందాలు ఏర్పాటు చేశామని, అక్రమంగా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో రైతాంగానికి సక్రమంగా వాటిని పంపిణీ అయ్యేలా చూడాలని, ఏ ఒక్క రైతు నష్టపోరాదని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె. శ్రీధర్, మార్కెఫెడ్ జిల్లా మేనేజర్ కె.యు.పి.రమణి, డి.సి.సి.బి ముఖ్య కార్యనిర్వహణ అధికారి డి.సత్యనారాయణ, ఆత్మా పథక సంచాలకులు కె.కృష్ణారావు, క్వాలిటీ కంట్రోల్ ఇన్ స్పెక్టర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణామార్కెట్ లో భారీ అన్నసమారాధన



పూర్ణ మార్కెట్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్కెట్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఐదో రోజు సందర్భంగా మార్కెట్ లో భౌతిక దూరం పాటిస్తూ కొంతమంది భక్తులకు అన్న ప్రసాదం చేసినారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ. వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థి . అలుపన కనకరెడ్డి పాల్గొని ఈ యొక్క పూర్ణ మార్కెట్ లో ప్రతి సంవత్సరం వినాయక చవితి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగేవి కానీ ఈ సంవత్సరం కరోనా మహమ్మారి వల్ల గత ఏడాది జరిగినంత పండుగను ఈ ఏడాది చేసుకోలేక పోయమని ఇక్కడ ఉన్న పూర్ణ మార్కెట్ వర్తకులు, చాలా బాధ పడుతున్నారని కనక రెడ్డి వివరించారు.

ఈ యొక్క కార్యక్రమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్కెట్, ప్రెసిడెంట్, అలుపనరెడ్డి, మాజీ ప్రెసిడెంట్. దాడి రామకృష్ణ, బత్తులరాము, కొండబాబు, నిమ్మకాయల బుజ్జి, కోళ్లరాజు, కొండలరావు, గుజ్జిశ్రీనివాస్.పైడిరాజు. నిమ్మ రాము, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, 35వ. వార్డు. యూత్ ప్రెసిడెంట్, ఎస్.కె. యాసీన్, మరియు చిల్లర వర్తకులు తదితరులు పాల్గొన్నారు.



**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ దక్షిణ నియోజక వర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ స్వామి వివేకానంద వృద్ధాశ్రమం లో మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూల మాల వేసి అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వృద్ధులతో పాటు సంస్థ సభ్యులకు భోజన ఏర్పాట్లు చేశారు.**

## ఒక్కరోజే 1059 మంది మృత్యువాత!

***24గంటల్లో 67వేల కొత్త కేసులు, 63వేల మంది రికవరీ***

***దేశంలో 59వేలు దాటిన కరోనా మరణాలు***

దిల్లీ: భారత్‌లో కరోనా వైరస్ మహమ్మారి విలయతాండవం కొనసాగుతూనే ఉంది. గడిచిన కొన్ని రోజులుగా మరణాల సంఖ్య తగ్గినప్పటికీ నిన్న మళ్లీ ఈ సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. గడిచిన 24గంటల్లో 1059 మంది కొవిడ్ రోగులు మృత్యువాతపడ్డారు. ఈ స్థాయిలో మరణాలు సంభవించడం ఇది రెండోసారి. ఆగస్టు 19న అత్యధికంగా 1092 మరణాలు నమోదయ్యాయి. బుధవారం నాటికి దేశంలో కరోనా మరణాల సంఖ్య 59,449కు చేరినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిన్న మరో 67,151 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

దీంతో కరోనా కేసుల సంఖ్య 32,34,474కు చేరింది. వీరిలో ఇప్పటివరకు 24లక్షల మంది కోలుకోగా మరో 7లక్షల క్రియాశీల కేసులు ఉన్నాయి. నిన్న మరో 63వేల మంది బాధితులు వైరస్ నుంచి కోలుకున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో కరోనా బాధితుల రికవరీ రేటు 76శాతానికి చేరింది. మరో 23శాతం యాక్టివ్ కేసులుండగా, మరణాల రేటు 1.8శాతంగా ఉంది.

దేశవ్యాప్తంగా కొవిడ్ నిర్ధారణ పరీక్షలు భారీగానే నిర్వహిస్తున్నారు. మంగళవారంనాడు దేశవ్యాప్తంగా 8లక్షల 23వేల శాంపిళ్లకు కొవిడ్ టెస్టులు నిర్వహించినట్లు భారత వైద్య పరిశోధనా మండలి(ఐసీఎంఆర్) వెల్లడించింది. ఇప్పటివరకు దేశంలో 3కోట్ల 76లక్షల శాంపిళ్లకు కరోనా పరీక్షలు పూర్తిచేసినట్లు ఐసీఎంఆర్ పేర్కొంది. ఆగస్టు 21వ తేదీన ఒక్కరోజే రికార్డుస్థాయిలో 10లక్షల 23వేల పరీక్షలు నిర్వహించారు.

ప్రస్తుతం కరోనా కేసుల పాజిటివిటీ రేటు 8.6శాతంగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. అయితే, దేశవ్యాప్తంగా వైరస్ తీవ్రత పెరగడానికి బాధ్యతారాహిత్య వ్యక్తులే కారణమని ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ బలరాం భార్గవ అభిప్రాయపడ్డారు. కొందరి నిర్లక్ష్యంతోనే వైరస్ వ్యాప్తి విస్తృతంగా ఉంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## తిమిరంలో వినాయకునికి దుర్వార అర్చన పూజలు

దేవరాపల్లి : మండలంలోని తిమిరాం గ్రామంలో స్థానిక శివాలయంలో నెలకొన్న వినాయక స్వామికి వినాయక చవితి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు బుధవారం స్వామికి దుర్వారఅర్చన, పుష్పార్చన అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామిని అందంగా అలంకరించారు. ఆలయంలో నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయక స్వామికి పూజలు అభిషేకాలు జరుగుతాయని భక్తులు పాల్గొని తమ గోత్రనామాలతో పూజ చేసుకోవాలని అర్చకులు పి. కామేశ్వరరావు తెలిపారు .

# మంచుకొండలపై మూడో కన్ను



న్యూఢిల్లీ : తూర్పు లఢక్‌లో వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంట చైనా హెలికాప్టర్ల కదలికలు పెరుగటంతో భారత బలగాలు కూడా అందుకు దీటుగా సన్నద్ధమవుతున్నాయి. ఎల్‌ఏసీ వెంట మంచుకొండలపై గగనతల రక్షణ క్షిపణులను మోహరించాయి. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ఇగ్లా ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌ను కీలక స్థావరాల్లో మోహరించినట్టు సైనిక వర్గాలు తెలిపాయి. ఈ క్షిపణులను సైనికులు భుజాలపై పెట్టుకొని పేల్చగలరు. సైన్యంతోపాటు వాయుసేన కూడా వీటిని వినియోగిస్తున్నది. ఆకాశంలో ఎగురుతున్న శత్రు విమానాలు, హెలికాప్టర్లను వీటితో తేలికగా పేల్చేయవచ్చు.

గగనం శత్రు దుర్భేధ్యం

ఎల్‌ఏసీ వెంట బలగాల ఉపసంహరణకు ఒకవైపు చర్చలు జరుగుతుండగానే ఇటీవల చైనా యుద్ధ హెలికాప్టర్లను తూర్పు లఢక్‌లో మోహరించింది. గల్వాన్ లోయ, పెట్రోలింగ్ పాయింట్-14తోపాటు పలు వ్యూహాత్మక ప్రదేశాల్లో చైనా హెలికాప్టర్లు భారత భూభాగంలోకి చొరబడేందుకు ప్రయత్నించాయి. దాంతో అప్రమత్తమైన భారత్ గగనతలాన్ని శత్రు దుర్భేధ్యంగా మార్చింది. శక్తిమంతమైన రాడార్ల ద్వారా అనుక్షణం నిఘా పెట్టింది. ఉపరితలంనుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే క్షిపణులను మోహరించింది. అత్యంత కీలకమైన లఢక్‌కు ఏడాదంతా సాఫీగా రాకపోకలు సాగించే రహదారి నిర్మాణాన్ని శరవేగంగా పూర్తిచేయాలని కేంద్రం నిర్ణయించింది. ప్రధాన భూభాగంతో లఢక్‌ను అనుసంధానిస్తూ ప్రస్తుతం రెండు రోడ్డు మార్గాలు ఉన్నాయి. జమ్ముకశ్మీర్‌లోని జోజిలా కనుమగుండా ఒకటి, హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలి- లేహ్ మార్గం మరొకటి. అయితే ఈ మార్గాలు శీతాకాలంలో పూర్తిగా మంచుతో కప్పబడి దాదాపు ఆరు నెలలు మూసివేసే ఉంటాయి. దాంతో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏడాదంతా రాకపోకలు సాగించేలా హిమాచల్ ప్రదేశ్‌లోని దార్చా నుంచి కార్గిల్ సమీపంలో ఉన్న జన్‌స్కర్ లోయగుండా నిమును కలుపుతూ లఢక్‌కు మరో రహదారిని ప్రభుత్వం నిర్మిస్తున్నది.

మొదటి పేజీ తరువాయి

## వ్యవసాయోత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించాలి



రాజ్యసభ చైర్మన్ ఎం. వెంకయ్యనాయుడుకు సమర్పించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, మత్స్య ఉత్పాదనల ఎగుమతుల ప్రోత్సాహానికి నివేదికలో స్థాయీ సంఘం ప్రభుత్వానికి చేసిన కొన్ని ప్రధానమైన సిఫార్సులను వివరించారు. వ్యవసాయోత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించేందుకు వాణిజ్య మంత్రిత్వ శాఖ తక్షణమే నడుం బిగించాలి. వ్యవసాయోత్పత్తుల సప్లై చైన్ సామర్థ్యాన్ని పటిష్టం చేయాలి. మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలి. వ్యవసాయోత్పత్తులకు అత్యధిక విలువ చేకూరేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సిఫార్సు చేసినట్లు చైర్మన్ తెలిపారు. శాస్త్రీయ పద్ధతుల ద్వారా రైతులు నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదనలు సాధించేందుకు ప్రభుత్వం వారికి తగిన మద్దతు, ప్రోత్సహకాలను అందించడం ద్వారా వ్యవసాయోత్పత్తుల ఎగుమతులను గణనీయంగా వృద్ధి చేయవచ్చునని కమిటీ సిఫార్సు చేసింది. ఈజిప్టు, మెక్సికో, మలేషియా, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు బియ్యం ఎగుమతుల కోసం కొత్త మార్కెట్ల అన్వేషణ చేపట్టాలి.

**మత్స్య ఉత్పాదనల ఎగుమతులపై దృష్టి సారించాలి...**

2010-11 నుంచి 2014-15 వరకు మత్స్య ఉత్పాదనల ఎగుమతులలో కనిపించిన వృద్ధి 2015-16 నుంచి క్షీణించడం మొదలైంది. ఈ పరిస్థితిని అధిగమించి తిరిగి మత్స్య ఉత్పాదనల ఎగుమతులలో వృద్ధి సాధించడానికి కమిటీ కొన్ని సిఫార్సులు చేసింది. చేపలు, రొయ్యల సాగులో మితిమీరిన యాంటీబయాటిక్స్ వినియోగాన్ని అరికట్టేందుకు శాఖా పరమైన నియంత్రణ, పాలన ఉండేలా చర్యలు తీసుకోవాలి. రైతులు యాంటీబయాటిక్స్‌ను నియంత్రిత రీతిలో వినియోగించేందుకు అవసరమైన ఎక్స్‌టెన్షన్ సేవలను ప్రభుత్వ పర్యవేక్షణలో రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కమిటీ సిఫార్సు చేసింది. మత్స్య ఉత్పాదనల నాణ్యత, దిగుబడులే లక్ష్యంగా పరిశోధన, అభివృద్ధి చేపట్టాలి. టూనా చేపల ఎగుమతికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిమాండ్ దృష్ట్యా మత్స్య ఉత్పాదనల ఎగుమతులలో టూనా చేపల వాటా పెంచడానికి చర్యలు తీసుకోవాలని వాణిజ్య మంత్రిత్వ శాఖకు కమిటీ సిఫార్సు చేసింది. టూనా చేపల సాగు, ఎగుమతిని ప్రోత్సహించడానికి సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీతో సంప్రదింపులు జరిపి తగిన పథకాన్ని రూపొందించాలని కమిటీ సూచించింది.

**పొగాకు సాగులో ఎఫ్‌డీఐని అనుమతించాలి...**

దేశంలో ఏటా 800 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి అవుతోంది. ఆంధ్రప్రదేశ్, కర్నాటక పొగాకు సాగులో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయి. పొగాకు ఉత్పాదనల ద్వారా ఏటా (2018-19 గణాంకాల ప్రకారం) సుమారు 6 వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆర్జించడం జరుగుతోంది. కానీ పొగాకు సాగుకు మాత్రం తగినంత ప్రోత్సాహం అందడం లేదని కమిటీ అభిప్రాయపడింది. పొగాకు పరిశోధనకు అరకొర నిధుల కేటాయింపు కారణంగా ప్రపంచ మార్కెట్లలో దేశీయ పొగాకు ఉత్పాదనలు పోటీకి నిలవలేకపోతున్నాయి. ప్రపంచ ప్రమాణాలకు దీటుగా పొగాకు పండించడానికి పర్యావరణ ప్రతికూలతలను తట్టుకోగల అత్యుత్తమ నాణ్యత, అధిక దిగుబడి సాధించగల వెరైటీలను సాగు చేయడానికి పొగాకు పరిశోధన ఎంతగానో తోడ్పడుతుందని కమిటీ నివేదికలో పేర్కొంది. అందుకు పొగాకు పరిశోధనకు అవసరమైన నిధుల కేటాయింపు జరగాలి. 2017లో ప్రకటించిన ఎఫ్‌డీఏ విధానం ద్వారా కాఫీ, టీ, రబ్బర్, యాలకులు వంటి ప్లాంటేషన్ పంటల సాగులో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అవకాశం కల్పించారు. కానీ పొగాకు పంటకు ఆ వెసులుబాటు లేదు. కాబట్టి పొగాకు సాగులో కూడా ఎఫ్‌డీఐకి అనుమతించాలని కమిటీ సిఫార్సు చేసింది. అయితే ఎఫ్‌డీఐ ద్వారా సాగు చేసే పొగాకును ఆక్షన్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా మాత్రమే మార్కెట్ చేయాలన్న నిబంధన ఉండాలని సిఫార్సుల్లో పేర్కొంది. సిగరెట్ల అమ్మకాలపై ఆర్థిక మంత్రిత్వ శాఖ 1 శాతం సుంకం విధించి ఆ మొత్తాన్ని పొగాకు మార్కెట్ స్థిరీకరణ కోసం వినియోగించాలన్న టుబాకో బోర్డు సూచనను కమిటీ ప్రశంసిస్తూ ఈ దిశగా చర్యలు తీసుకోవలసిందిగా వాణిజ్య మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేసినట్లు విజయసాయి రెడ్డి తెలిపారు. దీని వలన మార్కెట్ సంక్షోభ పరిస్థితులలో రైతుల ఉత్పత్తులకు న్యాయమైన ధర లభిస్తుందని ఆయన చెప్పారు.

దేశంలో ప్రస్తుతం నెలకొన్న కరోనా మహమ్మారి పరిస్థితుల నేపథ్యంలో దేశ ప్రజల ఆరోగ్య పరిరక్షణ అన్నింటికంటే ప్రధానమైంది. అందువలన ఎగుమతి కోసం సాగు చేసే పొగాకు పంటలకు మాత్రమే ఎఫ్‌డీఐ సౌకర్యం కల్పించాలని కమిటీ సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఏపీ సర్కారుకు మరోసారి ఎదురుదెబ్బ

తీసుకుంది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం అమరావతిలో హైకోర్టు ఏర్పడిందని, రాష్ట్రపతి ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని నారీమన్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. రాష్ట్రపతి ఉత్తర్వులపై అసెంబ్లీలో చట్టం చేయరాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేశామని ఎలా చెబుతుందని నారీమన్ ప్రశ్నించారు. నారీమన్ అభిప్రాయం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాజధాని రైతుల తరపున సీనియర్ న్యాయవాదులు శ్యాందివాన్, నీరజ్‌కిషన్‌పాల్ వాదనలు వినిపించారు. ఇటీవల ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఏ బాబ్డే ధర్మాసనం ముందుకు ఆ తర్వాత జస్టిస్ ఆర్.ఎఫ్.నారీమన్ ధర్మాసనం ముందుకు మూడు రాజధానుల పిటిషన్ విచారణకు వచ్చినా... సాంకేతిక కారణాలతో మరో ధర్మాసనానికి బదిలీ చేశారు. దీంతో ఇవాళ జస్టిస్ అశోక్‌భూషణ్ ధర్మాసనం ముందుకు పిటిషన్ విచారణకు వచ్చింది.

## సమస్యల సత్వర పరిష్కారానికే సచివాలయాలు



పెట్టబోతున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. వాలింటర్స్, సచివాలయం సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు చేసే అభివృద్ధి కార్యక్రమాల్లో సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. అనంతరం సచివాలయ సిబ్బంది , వార్డ్ వాలింటర్స్ సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పంచాయతీ కార్యదర్శి లు, వాలింటర్స్, నాయకులు బొట్టా అప్పలరాజు, పోతిన హనుమంతరావు, వాంద్రాసి రవి, జె.ఎస్.రెడ్డి, పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్ళా సూరిబాబు, పిళ్ళా సత్యనారాయణ, కొండపల్లి వరలక్ష్మి, గుంటుబోయిన సంజీవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆగ్రహం

అంశంపై కేంద్రానికి అధికారాలు ఉన్నాయని ఉన్నతన్యాయస్థానం గుర్తు చేసింది.

ప్రస్తుత పరిస్థితుల్లో వాయిదా వేసిన ఈఎంఐలపై వడ్డీని వసూలు చేయడాన్ని ఆపివేయడం లేదా మారటోరియం కాలానికి వడ్డీపై వడ్డీని వసూలు చేయడం వంటి వివిధ అంశాలపై నిర్ణయం తీసుకొని బ్యాంకులను ఆదేశించడానికి కేంద్రానికి అధికారాలు ఉన్నాయని తెలిపింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపిస్తూ కేంద్రం, ఆర్బీఐ ఈ అంశంపై కలిసి పని చేస్తున్నాయని చెప్పారు. కేంద్రం తప్పించుకోవడం లేదని అత్యున్నతన్యాయస్థానం ముందు ఉంచారు. అదే సమయంలో లోన్ మారటోరియంపై వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. అనంతరం కేసును సెప్టెంబర్ 1వ తేదీకి వాయిదా వేసింది.

## 28న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న పంచకర్ల



విశాఖసిటీ : తెలుగుదేశం పార్టీ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, యలమంచిలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు 28.08.2020 శుక్రవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

## శ్రీ రామ పట్నం వరసిద్ధి వినాయకునికి విశేష పూజలు



వరసిద్ధి వినాయకుని కి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు

చోడవరం : మండలంలోని శ్రీ రామ పట్నం గ్రామంలో అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో గల వరసిద్ధి వినాయకుని కి బుధవారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు యనమండ్ర వెంకటరమణ ఆధ్వర్యంలో స్వామివారికి నమక చమక రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం గరిక పత్రి తో అర్చన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త వుగ్గిన బాబ్జి, గణేష్ మాలధారులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

### చందన సహిత పుష్ప అలంకరణ లో

## స్వయంభు విఘ్నేశ్వర స్వామి దర్శనం

చోడవరం : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని స్వయంభు విగ్నేశ్వర స్వామి వారు 5వ రోజు బుధవారం చందన సహిత పుష్ప అలంకరణ లో భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆధ్వ ర్యంలో కార్య సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారికి చందనం, వివిధ రకాల పుష్పా లతో విశేష అలంకరణ నిర్వహించి, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వ హించారు.



చందన సహిత పుష్ప అలంకరణ లో స్వయంభూ విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు చలపతిరావు

## భీమిలి నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యునిగా గొల్లంగి ఆనంద్ బాబు



మధురవాడ : మహా విశాఖ టిడిపి భీమిలి నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యునిగా గొల్లంగి ఆనంద్ బాబు ను నియోజకవర్గ ఇన్చార్జి సబ్బం హరి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు మాట్లాడుతూ ముందుగా కోర్ కమిటీ సభ్యునిగా ఎంపిక చేసిన సబ్బం హరి కి కృతజ్ఞతలు తెలియజేశారు. నన్ను నమ్మి కోర్ కమిటీ లో సభ్యునిగా అవకాశం ఇవ్వడం ఆనందదాయకంఅని, ఇప్పటికే టిడిపి పార్టీ లో అనేకమైన కీలక పాత్రలు పోషించానని, అలాగే పార్టీకి మంచి పేరు తెచ్చే విధంగా పని చేస్తానని తెలిపారు. ఎన్ని అవాంత రాలు ఎదురైనా పార్టీలోని ఉండి,ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో కొరడా రాజా బాబు, పాశర్ల ప్రసాద్, దాసరి శ్రీనివాస్, డి.ఏ.ఎన్ రాజు, గంటా నూక రాజు,గాడు అప్పల నాయుడు, కురిమిన లీలావతి తది తరులు పాల్గొన్నారు.

## 28వరకు సచివాలయంలో ప్రదర్శన



గొలుగొండ : వైయస్సార్ ఆసరా సోషల్ ఆడిట్‌లో భాగంగా గొలు గొండ మండలంలో 1007 స్వయం సహాయక సంఘాలకు 28 కోట్ల 87 లక్షలు 11250 మెంబెర్స్‌కు తయారు చేసిన సంఘాల వారీగా సిఇఒ, ప్రాజెక్ట్ డైరెక్టర్, డిఆర్‌డిఎ వారి ఆదేశాలు ప్రకారం 20 సచి వాలయంలో ప్రదర్శించారు. ఈ నెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు 20 సచివాలయంలలో గ్రీవెన్సులు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అరకులోయ అక్రమ కట్టడాలు ఆపాలి : సీపీఎం డిమాండ్



అరకులోయ : అరకు మండలం పెదలబుడు పంచాయతీ లిట్టిగుడ గ్రామంలో లాడ్జి నిర్మాణంపై దృష్టి పెట్టి వెంటనే ఆపాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు డిమాండ్ చేయడం జరిగింది.

1/70 చట్టం పటిష్టంగా అమలు చేయడంలో లోపం ఎక్కడ ఉంది. లిట్టిగుడతో పాటు టౌన్షిప్ లో భూములు కాపాడాలని సీపీఎం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయ కులు కిల్లో జగన్నాథం పాంగి రామన్న, పాంగి నాని బాబు బుజ్జిబాబు, కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



విశ్వమాత మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా సాయి పూజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు బియ్యం పంపిణీ చేసిన సంస్థ అధ్యక్షుడు, జివియంసి మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, రంగ సాయి సంస్థ అధ్యక్షులు బాదం గీర్ సాయి, నాయుడు, శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

### ప్రభుత్వ నిర్ణయంతో

## బాలికల సత్వర న్యాయం

**చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం హర్షం**

విశాఖపట్నం : రాష్ట్రం లోని ఆడపిల్లల రక్షణతో పాటు సత్వర న్యాయం జరిగేలా ప్రభుత్వం 8 ప్రత్యేక కోర్టులు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం అన్నారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బాలికలుపై లైంగిక దాడులు(పోక్సో) కేసులు, వందకు పైగా దాటిన,పెండింగ్ లో ఉన్న ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు మిగతా జిల్లాల్లో జిల్లా న్యాయమూర్తి క్యాడర్ తో 8 ప్రత్యేక కోర్టు లు ప్రభుత్వం ఏర్పాటు నిర్ణయం వల్ల సత్వరమే దోషులకు శిక్ష లతో పాటు బాలికల భద్రతకు పూర్తి చేయూతనిచ్చి ఆదరించి నట్టేనని ప్రశంసించారు. ఈ ప్రత్యేక కోర్టుల ఆవశ్యకతను గుర్తించిన తాము పలు దఫాలుగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం దృష్టికి తమ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తరపున నివేదికల రూపంలో అంద జేసినట్లు గుర్తు చేశారు. బాలల హక్కులు,వారి సంక్షేమం పై ప్రత్యేక దృష్టిని సారించి సానుకూల ఉత్తర్వులు వెలువరించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం లతో పాటు ప్రభుత్వ నేతలకు, అధికారులకు రాష్ట్రం లోని బాలలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఏయూ : ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. నగరంలోని సర్క్యూట్ హౌస్‌లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం జరిగింది. నియోజకవర్గాల వారీగా సమీక్ష నిర్వహించారు. కొవిడ్-19 నివారణ, ఆరోగ్యశ్రీ, ఇళ్ల పట్టాల పంపిణీ, ఉపాధి హామీ పథకం అమలు, నాడు-నేడు, జగనన్న విద్యా కానుక, తదితర అంశాలపై సమీక్ష జరిగింది. మంత్రి ముత్తంశెట్టి మాట్లాడుతూ.. సంక్షేమ కార్య క్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## పీపీపీ నిధులతో పార్క్ అభివృద్ధికి శ్రీకారం



మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి పీఎంపాలెం అశోక్ నగర్ ఎస్సి ఎస్టి కాలనీలో పీపీపీ నిధులతో లుంబిని పార్క్ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గత రెండు సంవత్సరాలుగా మూతపడిన ఈ లుంబిని పార్క్ ను సొంత నిధు లతో అభివృద్ధికి చేశామని రానున్న రోజుల్లో జీవీఎంసీ సహకారంతో పీపీపీ పద్దతిలో మరింత అభివృద్ధి చెయ్యడంతో పాటు చిన్న పిల్లల పార్క్, షటల్ కోర్ట్, ఓపెన్ జిమ్ లాంటివి నిర్మిస్తామని అందులో భాగంగా నేడు సుమారు 100 మొక్క లను నాటామని కాలనీ అధ్యక్షులు పి.రాజేశ్వర రావు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు, అలాగే పార్క్ అభివృద్ధికి ఆటంకం కలిగించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో కే.ఎన్.పి.చక్రవర్తి, కే.ఎలీషా, బి.గౌతంబాబు, ఎన్.బాల కృష్ణ, ఎన్ జయరాం, భాస్కరరావు, సుభాని, సత్య నారా యణ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి అవంతీని కలిసిన

## నాగ వంశీయుల నాయకులు



భీమునిపట్నం : నాగ వంశీయుల కులానికి ప్రత్యేక కార్పొ రేషన్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని నాగవంశం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు గాడు అప్పల నాయుడు విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు బుగత నరసింగ రావు లు కోరారు. బుధవారం ఉదయం రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ని వారిద్దరూ కలిసి ఆయనకు వినతిపత్రం అందజేశారు. గతంలో కూడా ఇదే సమస్యపై పలుమార్లు వినతిపత్రం ఇచ్చినట్లు వారు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గతంలో తన ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా తమ కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఇచ్చే అంశాన్ని పొందు పరిచినట్లు మంత్రికి తెలియజేశారు.

దీనిపై స్పందించిన మంత్రి తక్షణమే ఆ వినతిపత్రం ను సీఎంఓ కార్యాలయానికి పంపించారని వారు పేర్కొన్నారు. అంతేగాకుండా నాగవంశీయుల కులానికి ప్రత్యేక కార్పొరేషన్ వచ్చే దిశగా తన వంతుగా తీవ్ర ప్రయత్నం చేస్తానని మంత్రి ముత్తంశెట్టి హామీ ఇచ్చినట్లు వారు తెలియజేశారు. ఇందులో గాడు అప్పల నాయుడు, బుగత నరసింగరావుతో పాటు పలువురు నాగ వంశీయులు పాల్గొన్నారు.

## మధురవాడలో మదర్‌థెరిసాకు ఘన నివాళి

మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 6వ వార్డు మధురవాడ చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ ఆమె చేసే సేవ కార్యక్రమాలు,గొప్పతనం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యమ్.రాజబాబు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ మరుపిల్లి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు పిల్లా సూరిబాబు, పి. రాజశేఖర్, సభ్యులు కిల్లాన పోలినాయుడు, యన్. భవానీ, యం స్వప్న, రాము, మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పత్రికా విలేఖరులను ప్రభుత్వం ఆదుకోవాలి : గంటా నూకరాజు



భీమునిపట్నం: ప్రజా సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడమే కాకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర వేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న పత్రికావిలేకరులను ప్రభుత్వం ఆదుకోవాలని భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విలేఖరి. చేసేది ప్రజాయుద్ధం, ఒంట్లో శక్తికాదు, చూపులో ధైర్యం, కలంలో దీక్ష, విలేఖరి లక్ష్యమనీ తెలిపారు.అటువంటి లక్ష్యాన్ని చేధించడంలో ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొని కనిపించని ప్రజాసేవలో నిమగ్నమై బాధ్యతాయుతంగా సేవలందిస్తున్న పత్రికా విలేకరుల సోదర సోదరీమణులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అంతంత మాత్రంగా ఉంటున్న వారి జీవితాలను కరోనా వైరస్ ఇంకా కోలుకోలేని స్థితిలోకి నెట్టివేసిందనీ కోవిడ్ కారణంగా చిన్నచిన్న పత్రికలు మూత పడటంతో, ఆయా వార్తా పత్రికలలో పనిచేస్తున్న సిబ్బంది, విలేఖరి యొక్క జీవనాధారం ప్రశ్నార్థకమైందని తెలిపారు. అంతేకాకుండా ఒకొక్కరికి 50 లక్షల వరకు జీవిత భీమా సౌకర్యం కల్పించాలని, ఇళ్ళు మంజూరు చేయాలని, అదేవిధంగా గౌరవ వేతనం ప్రభుత్వం నిర్ణయించిన విధంగా చేసి ఆదుకోవాలని కోరారు.

కార్యక్రమంలో కాసరపు నాగరాజు, గడిబోయిన పోలిరాజు, కె. ఎల్లాజీ వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరీసా సేవలు చిరస్మరణీయం

భీమునిపట్నం : భారత రత్న డా. మదర్ థెరీసా భారత దేశములో వున్న అనాదలు పేదలకు రోగులకు చేసిన సేవలు చిరస్మరణీయం అని భీమిలీ పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షులు డి జే మోహన్ కుమార్ కార్యదర్శి పీ ఎం జాకబ్ అన్నారు.బుదవారం భీమిలీ బీచ్ వద్ద వున్న మదర్ థెరిస్సా జయంతి సందర్భముగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భముగా పాస్టర్లు సంతోష్ పాల్ పి ఎస్ ప్రసాద్ జాన్ బేనూని జాషువా డానియల్ మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అని తలంచి పేద ప్రజలకు నిస్వార్థంగా సేవలు చేసిన మదర్ థెరిస్సా కు ప్రపంచమంతా నివాళులు అర్పిస్తారు అన్నారు యేసు క్రీస్తు మాటలను ఆమె ఆదర్శంగా తీసుకున్నారని ఆమె సేవలు చిరస్మరణీయం అని అన్నారు.



**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ఇ-టెండరు ప్రకటన నెం. ETCPMIVSKP 2020052, తేదీ. 21.08.2020

**పని పేరు:** కొత్తవలస-కోరాపుట్ డబ్లింగ్ ప్రాజెక్టు: ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్ నందు కె.కె. లైను డబ్లింగ్‌నకు సంబంధించి పద్మ్య (IN) మచకుండ్ రోడ్ (IN) మరియు సుకూ (IN)-కోరాపుట్ (EX) స్టేషన్ల మధ్యన తోపాటు పద్మ్య, భేజా, మచకుండ్ రోడ్ మరియు సుకూ స్టేషన్ యార్డులు కలుపుకుని పి.వే మెటీరియల్స్ రవాణా చేయుట, పి.వే లింకింగ్ నిర్వర్తించుట మరియు సంబంధిత పనులు మరియు కాంట్రాక్టర్ వారి గట్టి రాయిని ట్రాక్ కంకరగా మెకనైజ్డ్ క్రషర్ ఉపయోగించి రైల్వే స్పెసిఫికేషన్ ప్రకారం 50 MM గేజ్‌లో 35,000 ఘ.మీ క్రషింగ్ చేయుట కోరాపుట్-సుకూ స్టేషన్ల మధ్యన నిర్దేశించిన ప్రదేశములకు రవాణా చేయుట మరియు గుట్టగా పేర్చుట.

**పని విలువ సుమారు:** ₹ 1617.98 లక్షలు, బయానా: ₹ 9,59,000/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 11,800/-, పని పూర్తి చేయు కాలం: 15 నెలలు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 21.09.2020న 1200 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

టెండరుదారు టెండరు విలువతో పోలిస్తే 10% నకు మించి తక్కువ మొత్తానికి టెండరుదారు ఆఫరు ఇస్తే, ఆఫరు యొక్క అంగీకారంపైన 10% కంటే తక్కువ ఆఫర్ ద్వారా టెండరు విలువ యొక్క శాతానికి సమానమైన విలువకు అదనపు పని సామర్థ్యత దాఖలు చేయుట అవసరం.

టెండరుదారులు సూచనలు అన్నింటిని టెండరుదారులు జాగ్రత్తగా చదవలి మరియు అన్ని సూచనలు, చెక్ లిస్టులు, టెండరు డాక్యుమెంట్ యొక్క టెండరు ఫారం (రెండవ షీటు) చాప్టర్-2 పట్టిక-I నందలి పేరా-3.1 (అదనపు చెక్ లిస్టులు) తోసహా అన్నింటిని సమ్మతించినట్లు నిర్ధారించాలి, పట్టిక-C పరిశీలించాలి మరియు చార్టర్డ్ అకౌంటెంట్ చేత సంతకం చేయించి దాఖలు చేయాలి.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (Con), భువనేశ్వర్

PR-45/CD/20-21

# విజయభాను

## సంపాదకీయం

### కాంగ్రెస్ బలహీనత

కాంగ్రెస్ పార్టీలో తలెత్తిన తాజా సంక్షోభం ఆ పార్టీ నాయకత్వ బలహీనతను మరోసారి వెల్లడించింది. 'పూర్తిస్థాయి, కనిపించే నాయకత్వం' ఉండాలంటూ పార్టీ అధిష్ఠాన వర్గానికి 23 మంది పార్టీ ప్రముఖులు రాసిన లేఖ సంచలనం సృష్టించింది. ఈ లేఖ సోనియా నాయకత్వంపై జరిగిన దాడిగా రాహుల్‌గాంధీ అభివర్ణించారు. కానీ వాస్తవానికి అది ఆయన నిర్వహిస్తున్న 'తెరచాటు నాయకత్వం'పై వెల్లడైన అసమ్మతి. పార్టీపై నెహ్రూ కుటుంబానికి బలమైన పట్టు ఉండటం వల్ల వర్కింగ్ కమిటీ సమావేశంలో రాహుల్ తన మాట నెగ్గించుకోగలిగారు. లేఖ రాసినవారిలో ఒక్కరు కూడా తమ రాష్ట్రంలో కాదుగదా తమ నియోజకవర్గంలోనూ బలమైన నాయకులు కాదు. వారి భవిష్యత్తుపై ఏర్పడిన భయాలే లేఖ రాయడానికి పురికొల్పి ఉంటాయి. అయినప్పటికీ వారిపై చర్య తీసుకోలేని బలహీనస్థితిలో పార్టీ నాయకత్వం ఉన్నది. ప్రస్తుతానికి సంక్షోభం ముగిసినట్టు కనిపించినా, పార్టీ ఎదుర్కొంటున్న నాయకత్వ సమస్య మాత్రం ఇంకా తీరనే లేదు.

2014 ఎన్నికలకు ముందునుంచే పార్టీలో రాహుల్‌గాంధీ మాట చలామణి అవుతున్నది. పార్టీని గెలుపు బాటలో ఆయన నడిపించలేరనేది ఆ ఎన్నికల్లోనే వెల్లడైంది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఆయన మిత్రపక్షాలతో వ్యవహరించిన తీరు, ఒంటరిపోకడ పార్టీకి మరింత నష్టం వాటిల్లజేసింది. ఈ పరాజయం తరువాత ఆయన వ్యవహారసరళి మరింత విడ్డూరంగా మారింది. పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి, బ్యాక్ సీట్ డ్రైవింగ్ ఎంచుకున్నారు. నెహ్రూ కుటుంబసభ్యులెవరూ అధ్యక్ష పదవి చేపట్టకూడదని షరతు విధించారు. అంటే ప్రియాంక రాకూడదనేది ఆయన అభిప్రాయం. పార్టీ వైఫల్యాలను అధ్యక్ష స్థానంలో తాను నియమించే అనామకుడిపైకి నెట్టి, తెరచాటు నుంచి డ్రైవింగ్ చేయాలనుకున్నారు. కానీ సీనియర్ల అభిప్రాయం మేరకు సోనియా బాధ్యతలు స్వీకరించవలసి వచ్చింది.

నెహ్రూ కుటుంబం పార్టీ నాయకత్వాన్ని వదలిపెట్టడం అంత సులభం కాదు. ప్రత్యేక పరిస్థితుల్లో ప్రధాని పదవి చేపట్టిన పీవీ వంటి పెద్ద నాయకుడినే పలువిధాలుగా కష్టపెట్టారు. కాంగ్రెస్‌ను వీడిన కొందరు నాయకుల భవిష్యత్తు అక్కడితో ముగిసిపోయింది. కానీ జగ్జీవన్‌రామ్, వీపీ సింగ్, శరద్‌పవార్ మాదిరిగా నిలదొక్కుకున్న వారూ ఉన్నారు. ఏదేమైనా ఇప్పుడు కాంగ్రెస్ జాతీయపక్ష లక్షణాన్ని కోల్పోయింది. బీజేపీని ఎదిరించి నిలువగలిగే పటుత్వం ఆ పార్టీలో కనిపించడం లేదు. అందువల్లనే గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రాంతీయశక్తులే ప్రత్యామ్నాయ నిర్మాణానికి ప్రయత్నించాయి. ఈ పరిస్థితుల్లో సీనియర్ నాయకులు మునిగే నౌక వంటి కాంగ్రెస్‌లో కొనసాగుతారా! ప్రత్యామ్నాయ వేదిక ఆవిర్భావం వైపు కదులుతారా! అన్నది వేచిచూడాలి.

## అమరావతిపై ఆన్‌లైన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ

### ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించిన తెదేపా

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ప్రజాభిప్రాయం కోరదామని తాము విసిరిన సవాల్‌ను వైకాపా ప్రభుత్వం స్వీకరించకపోవడంతో తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఓ ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ప్రజాభిప్రాయాన్ని కోరారు. www.apwithamaravati.com పేరుతో వెబ్‌సైట్‌ను రూపొందించారు. ప్రజలు అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధితోపాటు అమరావతిని ఏకైక రాజధానిగా కోరుకుంటున్నారా? అనే ప్రశ్నను అందులో ఉంచారు. వెబ్‌సైట్ ద్వారా ఓటు వేసి అమరావతిని రక్షించుకోండి అని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ వెబ్‌సైట్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. 36 గంటల వ్యవధిలోనే 3లక్షల మందికి పైగా ప్రజలు ఓటు వేసి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. వీరిలో 90 శాతం మందికి పైగా ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతినే ఉండాలని స్పష్టం చేశారు. అమరావతి పేరు ఘన చరిత్రతో ముడిపడి ఉంది..

అమరాతి చరిత్ర, రాజధానిగా ఈ ప్రాంతాన్ని ఎంచుకోవడానికి గల కారణాలను చంద్రబాబు ఆ వెబ్‌సైట్‌లో స్పష్టంగా వివరించారు. అమరావతి ఆంధ్రరాష్ట్రానికి కేంద్ర బిందువని వెల్లడించారు. రాష్ట్రానికే కాకుండా దేశానికే అభివృద్ధి కేంద్రంగా చేయాలనే భవిష్యత్తు లక్ష్యంతో.. మూడు మెగా సిటీలు, 14 స్మార్ట్ సిటీలతో మన దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతుందనే ఆశాభావంతో రూపొందించామన్నారు. వినూత్నమైన ల్యాండ్ పూలింగ్ పథకంతో 26,839 మంది రైతులు తమ భూములను త్యాగం చేశారని గుర్తు చేశారు. అమరావతి అనే పేరు ఘన చరిత్రతో ముడిపడి ఉందని వ్యాఖ్యానించారు.

## బాల్కనీలో చెమటోడుస్తున్న కోహ్లీ



టీమిండియా క్రికెటర్లలో ఫిట్‌నెస్ అంటే మొదట గుర్తుకొచ్చే పేరు విరాట్ కోహ్లీ. ప్రస్తుతం విరాట్ ఐపీఎల్ కోసం యూఏఈ చేరుకొని ఓ హోటల్‌లో స్వీయ నిర్బంధంలో ఉండి కూడా తన వ్యాయామాన్ని కొనసాగిస్తున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) బుధవారం తన అధికారిక ట్విట్టర్‌లో కోహ్లీ బాల్కనీలో ఉండి వర్కౌట్ చేసే వీడియోను షేర్‌చేస్తూ 'కెప్టెన్ కోహ్లీ బాల్కనీ జిమ్‌కు స్వాగతం' అని రాసుకొచ్చింది. దేశంలో కరోనా కేసులు భారీగా పెరుగుతుండడం వల్ల ఐపీఎల్ 13వ సీజన్‌ను యూఏఈలో నిర్వహించనున్న సంగతి తెలిసిందే. షార్జా, అబుదాబి, దుబాయ్‌లోని స్టేడియంలలో ఈ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఐపీఎల్‌లో ఇప్పటివరకు కప్ గెలవని ఆర్‌సీబీ గతేడాది ఎనిమిదో స్థానానికే పరిమితం అయ్యింది. ఈసారి యూఏఈలో ఎలాగైనా కప్పు గెలవాలని కసిగా ఉంది. ఐపీఎల్ సహచరులతో ఇటీవల జరిగిన వర్చువల్ సమావేశంలో కోహ్లీ మాట్లాడుతూ కరోనా వ్యాప్తి చెందకుండా విధించిన అన్ని మార్గదర్శకాలను పాటించాలని సూచించాడు. ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్నా అది మొత్తం టోర్నమెంట్‌ను పాడు చేయగలదని హెచ్చరించాడు.

## ర్యాప్‌తో అదరగొట్టిన రైనా

ఇంటర్నెట్ డెస్క్: సెప్టెంబర్ 19 నుంచి నిర్వహించే ఐపీఎల్ 13వ సీజన్ కోసం అన్ని ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. టోర్నీలో పాల్గొనే 8 జట్లు ఇప్పటికే దుబాయ్ చేరుకున్నాయి. అయితే కరోనా మహమ్మారి కారణంగా ఆటగాళ్లందరు ఆరు రోజులపాటు క్వారంటైన్‌లో ఉండాల్సిందిగా నిబంధనలు ఉన్నాయి. ఆటకు చాలా రోజులు గ్యాప్ రావడంతో మైదానంలోకి దిగి సహచరులతో కలిసి క్రికెట్ ఆడేందుకు ఆసక్తిగా ఉన్న క్రీడాకారులు.. ఆరు రోజులు క్వారంటైన్‌లో ఉండాల్సి రావడంతో బోర్‌గా ఫీలవుతున్నారు. వర్కౌట్లు చేస్తూ, ఓటీటీల్లో సినిమాలు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. ఈమధ్యే అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన సురేష్ రైనా ఇదే విషయాన్ని పేర్కొంటూ ఓ ర్యాప్ సాంగ్‌తో అదరగొట్టాడు. క్వారంటైన్‌లో తన జీవితం ఎలా గడుస్తోందో తెలియజేస్తూ ర్యాప్ పాడి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నాడు. 'క్వారంటైన్ సమయంలో ఇదే చేయాల్సి వస్తోంది.. వీడియో రికార్డు చేసి, అందరినీ అలరించడమే. మీరేమనుకుంటున్నారో చెప్పండి' అంటూ ఆ వీడియో కింద రాసుకొచ్చాడు. క్వారంటైన్ సమయంలో జిమ్ చేస్తూ, రోజంతా నెట్‌ఫ్లిక్స్‌లో గడుపుతున్నట్లు వీడియోలో పేర్కొన్నాడు.

ఈ చెన్నై సూపర్‌కింగ్స్ ఆటగాడు. క్వారంటైన్‌లో ఉన్న ఆరు రోజుల్లో ఆటగాళ్లందరికి మూడుసార్లు కొవిడ్-19 పరీక్షలు నిర్వహించనున్నారు. ఆ మూడు పరీక్షల్లో నెగెటివ్ వచ్చిన వారిని మాత్రమే బయో సెక్యూర్ విధానంలో ప్రాక్టీస్‌కి అనుమతిస్తారు.

## మొబైల్‌ఫోన్ల లారీని అపహరించిన దుండగులు



నగరి: చిత్తూరు జిల్లా నగరి వద్ద సినీఫక్కీలో చోరీ జరిగింది. మొబైల్ ఫోన్ల రవాణా లారీని దుండగులు అపహరించారు. తమిళనాడులోని కాంచీపురం శ్రీపెరంబూరు నుంచి షియోమీ సంస్థ గోదాముకు లారీ వెళ్తుండగా తమిళనాడు-ఏపీ సరిహద్దు వద్ద ఈ ఘటన జరిగింది. ఏపీ సరిహద్దులోకి రాగానే దుండగులు లారీని అడ్డగించి డ్రైవర్, కాళ్లు, చేతులు కట్టి కిందపడేశారు. అనంతరం లారీని తీసుకెళ్లి నగరి సమీపంలోని హైవేపై వదిలి పరారయ్యారు. మొబైల్ ఫోన్లను మరో లారీలోకి మార్చి ఉంటారని నగరి పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

## ఈ సమయంలో పరీక్షలంటే కష్టమే: సోనూసూద్



ముంబయి: కరోనా మహమ్మారితో నెలకొన్న ప్రస్తుత కష్టకాలంలో అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ హీరో అయ్యారు నటుడు సోనూసూద్. తాజాగా ఆయన నీట్, జేఈఈ పరీక్షల నిర్వహణపై తన అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ ట్వీట్లు చేశారు.

'దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా నీట్, జేఈఈ పరీక్షలను వాయిదా వేయాలని భారత ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను. కొవిడ్-19 విపత్కర కాలంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలి. విద్యార్థుల ప్రాణాలను పణంగా పెట్టకూడదు' అని ట్వీట్ చేశారు. మరో ట్వీట్‌లో..'జేఈఈ, నీట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు చాలా దూరం నుంచి వస్తుంటారు. బిహార్‌లో కొన్ని జిల్లాలు వరదలతో ప్రభావితమయ్యాయి. మరికొన్ని చోట్ల లాక్‌డౌన్ నిబంధనలు అమల్లో ఉన్నాయి. పరీక్షలు ముఖ్యమైనవే. కానీ విద్యార్థులను రక్షించుకోవడం అంతే ముఖ్యం. ప్రపంచం మొత్తం ఎక్కడికక్కడే నిలిచిపోయింది. పరీక్షలు కూడా వాయిదా వేయాలి' అని ప్రస్తుత పరిస్థితులను వివరించారు.

అలాగే పరీక్షల నిర్వహణ గురించి సోను ఒక మీడియా సంస్థతో మాట్లాడుతూ..'నేను ఒక ఇంజినీర్‌నే. మేము పరీక్షలను రద్దు చేయమనడం లేదు. వాయిదా మాత్రమే అడుగుతున్నాం' అని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నీట్, జేఈఈ పరీక్షలు వాయిదా వేయాలంటూ డిమాండ్‌లు వినిపిస్తున్నా.. పరీక్షలు యథావిధిగా జరుగుతాయంటూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సర్క్యులర్ జారీ చేసింది.

## సమకాలీనం

### 'జిజ్ఞాశ'

అమ్మాయిలు - అమ్మాయిలు
అమలాపురం అమ్మాయిలు
అదిరిపోయి ఉన్నారు
అమృత బండాగారాలు నెలకొల్పి ఉన్నారు.
స్వీట్‌స్టాల్ మొదలుకొని
కొబ్బరిబోండాలు అమ్మే వరకు
మీరే అగుపిస్తున్నారు.
రక,రకాల స్వీట్స్ ముందుంచి
నోరూరిస్తున్నారు.
పెద్దాపురం రేట్లు కంటే
అధిక రేట్లు చెప్పుచున్నారు... ॥అ॥
పెద్ద సైజ్ కొబ్బరిబోండాలు కొట్టమంటే;
చిన్న సైజ్ కొబ్బరి బోండాలు కొట్టిస్తున్నారు
ఎం ఇలా చేసావంటే;
చిన్నసైజ్ దానిలో ఎక్కువ నీల్లుంటాయి.
పెద్దసైజ్ దానిలో ఎక్కువ గుజురుంటాది
లేతనీళ్లున్న కాయ కావాలా!
ముదర గుజ్జున్న కాయ కావాలా!
నీల్లు నమిలినట్లు చేస్తుంటారు.. ॥అమ్మాయి॥
పెట్రోల్ మీద అగ్గిపుల్ల గీస్తే;
భగ్గుమన్నటుంటాయి- వీరి బుగ్గలు
వీరి మాటలు
నడిసిరిలో పెట్రోల్ గని ఉన్నట్లుంది
వీరి పోగరు- వీరి వగరు
అరగదూ-తరగదూ వీరి సొగస్సు
ఆ, పెట్రోలు బావుల్లా... ॥అమ్మాయి॥
ఆకలాకలి ఉన్నదంటే;
మా అక్క హోటల్ ఉన్నది
పాలన్నం కావాలా!
సగ్గుబియ్యం అన్నం కావాలా!
వరి కూడన్నం కావాలా!
కొబ్బరి పాలన్నం కావాలా!
దేని రేట్ దానిదే!
పెద్దాపురం రేటు కంటే అధిక రేటు ఉంటది అన్నది... ॥అమ్మాయి॥

...కవితా రచన
యల్.సిద్ధా

## పంచాంగం

మాసం : బాధ్రపద; తిథి : నవమి ప.12.39; జ్యేష్ఠ సా.4.35; రా.వ.12.18ల 1.51.

గురువారం 27-08-2020

**మేషం** : భార్య, భర్తల మధ్య మనస్పర్ధలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటు కుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. **మిథునం** : ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. **కర్కాటకం** : ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడ తాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయ మనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తా లకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. **ధనుస్సు** : ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. **మకరం** : ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. **కుంభం** : గృహంలో నూతన వస్తువులను అమర్చుకోగలుగుతారు. **మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకా యిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువు లకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## సంకీర్తన

### కష్టాలు తీర్చు కాలాంజనేయుడు



ఆయా క్షేత్రాలలో .. వివిధ రూపాలలో పూజలు అందుకుంటూ ఉంటాడు. భక్తాంజనేయుడు .. దాసాంజనేయుడు .. యోగాంజనేయుడు .. ప్రసన్నాంజనేయుడుగా ఆయన భక్తులచే పూజాభి షేకాలు అందు కుంటూ ఉంటాడు. అలాంటి హనుమంతుడు 'కాలాంజనే యుడు'గా పూజలు అందుకునే ఆలయం హైదరాబాద్ - అత్తాపూర్ లోదర్శనమిస్తుంది. ప్రాచీనకాలం నాటి 'అనంత పద్మనాభస్వామి' ఆలయ ప్రాంగణంలో కాలాంజనేయస్వామి కొలువుదీరి కనిపిస్తుంటాడు. అక్కన్న - మాదన్నలు ఈ ఆలయాన్ని నిర్మించినట్టుగా చెబుతారు. ఇక్కడ హనుమంతుడు నల్లని రూపంలో దర్శనమిస్తూ ఉంటాడు గనుక, కాలాంజనేయస్వామిగా పిలుస్తుంటారు. స్వామివారికి సిందూరం కాకుండా సంపెంగ తైలం పూయడం ఇక్కడి ప్రత్యేకత. స్వామివారు ఇరువైపులా శంఖు చక్రాలు కలిగి ఉండటం విశేషం. ఇక్కడి స్వామి వారిని పూజించడం వలన .. అంకితభావంతో ఆయనని సేవించడం వలన కష్టాలు తొలగిపోతాయని భక్తులు చెబు తుంటారు. దోషాలు .. పాపాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు చేకూరతాయని విశ్వసిస్తుంటారు.

### శని ప్రభావాన్ని తొలగించే శివుడు

సాధారణంగా కొన్ని శైవ క్షేత్రాలలో రాహు .. కేతు సంబంధమైన పూజలు, శని ప్రభావాన్ని తొలగించే పూజలు జరుగుతుంటాయి. అలాంటి ప్రాచీనమైన క్షేత్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ జిల్లాలోని 'సిరిచెల్మ' దర్శనమిస్తుంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడని స్థలపురాణం చెబుతోంది. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా తిరుగాడటం జరిగిందని చెబుతుంటారు.ఈ గ్రామస్తులంతా స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించేవారట. అలాంటి గ్రామం ఒకసారి తీవ్రమైన కరువు బారినపడటం జరిగింది. ఎక్కడా నీళ్ల లేకపోవడంతో, గ్రామస్తులకు ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందసాగారు. అలాంటి పరిస్థితుల్లో స్వామివారు ఒక బాలుడి రూపంలో వచ్చి వాళ్లకి ధైర్యం చెప్పాడు. ఆ తరువాత తెల్లవారేసరికి స్వామి ఆ గ్రామంలో పెద్ద చెరువును తవ్వాడు. అప్పటి నుంచి ఆ చెరువు వాళ్ల జీవనాధారంలో ప్రధాన భాగమైంది.స్వామివారు ప్రత్యక్షంగా వచ్చి తమ కష్టాలను తీర్చాడు కనుక, అందుకు కృతజ్ఞతగా ఆ గ్రామ స్తులు ఆయనని అను నిత్యం సేవిస్తూ వస్తు న్నారు.

తమ గ్రామాన్ని సదారక్షి స్తున్నవాడు ఆ సదా శివుడేనని విశ్వసిస్తుం టారు. ఆయా పుణ్య తిథుల్లో ఆయనని మరింతగా సేవించి తరిస్తుంటారు. స్వామిని ఆరాధించడం వలన సమస్త పాపాలు .. దోషాలు నశిస్తాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు.



**LOSS OF PASSPORT**

I,VADAMODALU YELLAJI, S/o.VADAMODALU NOOKA RAJU, Residing at D.NO. 20-22-16, PAINDORAPETA, KOTHAJALARIPETA, I TOWN AREA, VISAKHAPATNAM, AP-530001 hereby declare that I lost my originale Passport No. L6551437,, Issued on 27' DEC, 2013 by Passport Office, Visakhapatnam, Valid upto: 26TH DEC, 2023 while I was traveling by motor cycle from Kotha Jalaripeta to Kotaveedhi, Visakhapatnam for taking Photostat copies, I tried my level to trace, but in vain. If any one found, please contact

**7680867956**

# తొట్లకొండ భౌద్ధ క్షేత్రాల పరిరక్షణకు ఉద్యమం

**- బుద్ధిష్ట్ మాన్యుమెంట్ ప్రొటెక్షన్ కమిటీ చేస్తున్న ఆందోళనకు మద్దతు... - సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి**



విశాఖపట్నం : క్రీ. పూ. 3వ శతాబ్దం నాటి 2400 సం.ల చరిత్ర కలిగిన తొట్లకొండ బౌద్ధ రాము భారతదేశానికి, ఆంధ్ర రాష్ట్రానికి అతి ప్రాముఖ్యమైన సాంస్కృతిక వారసత్వ ప్రపంచంలో మరెక్కడా కనబడని సముద్రతీర బౌద్ధ రామాలైన బావికొండ, తొట్లకొండ, పావురాలకొండ, ధారకొండ విశాఖపట్నానికి అరుదైన సాంస్కృతిక సంపదని వీటి పరిరక్షణకు సీపీఐ కృషి చేస్తుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి స్పష్టం చేశారు. బుద్ధిష్ట్ మాన్యుమెంట్ ప్రొటెక్షన్ కమిటీ ప్రతినిధి బృందం బుధవారం సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి కి తొట్లకొండ పరిరక్షణకు కృషి చేయాలని, తాము చేస్తున్నా ఉద్యమానికి మద్దతు ప్రకటించాలని ఓ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జె.వి.సత్య నారాయణ మూర్తి మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత గల బౌద్ధరామాలు మరీ ముఖ్యంగా తొట్లకొండ గత 30 సంవత్సరాలుగా రకరకాల దురాక్రమలకు గురవుతోందని పేర్కొంటూ తొట్లకొండ మొత్తం 600 ఎకరాలు, మిగతా ప్రాంతాల్లో త్రవ్వకాలు జరపాలని పురవాస్తు చరిత్రకారులు సూచించినప్పటికీ ఆర్కియాలజీ డిపార్టుమెంట్ అన్వేషణలు జరపకపోగా బౌద్ధ క్షేత్రాలు కుదించి వేసి కొన్ని తొట్లు బయటకు వదిలేసి కంచె వేషిన విషయం తెలిసిందేనని, తొట్లకొండ పై జరిగిన ఆక్రమణల చరిత్ర గమనిస్తే రాష్ట్ర ఆర్కియాలజీ డిపార్టుమెంట్ ను టూరిజం శాఖకు అనుబంధం చేసి పురావస్తు అవశేషాలను కాంట్రాక్టర్లతో ధ్వంసం చేశారని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి ప్రభుత్వం నేవీ వారికి తొట్లకొండ మీదనుంచి రోడ్డు అనుమతులివడంకు వ్యతిరేకంగా ఆనాడు సీపీఐ, విశాఖపట్నం ప్రజలు బుద్ధిష్ట్ మాన్యుమెంట్ ప్రొటెక్షన్ కమిటీ, బౌద్ధ సంఘాల పోరాట ఫలితంగా అప్పటి ముఖ్యమంత్రి రోడ్డును వేయాలన్న ప్రతిపాదనను విరమించుకున్నారని తెలిపారు. తదుపరి తెలుగుదేశం ప్రభుత్వంలో సినిమాక్లబ్ కు 15 ఎకరాలు ఇస్తున్నట్లు ప్రకటన చేసి భూమిపూజ చేశారు. ఆ సందర్భంలో సీపీఐ, బౌద్ధ మైనారిటీ సంఘాలు నిరసన వ్యక్తం చేయడం వల్ల అది వెన్నక్కి వెళ్లిందని గుర్తు చేశారు. తొట్లకొండపై గత ప్రభుత్వం భీమిలి ఎమ్మార్వోతో రెండు సర్వే నెంబర్లుగా వేయించి తొట్లకొండ కుట్రపూరితంగా నాశనం చేశారు.ఇంతటి విశిష్టత, చరిత్ర నేపద్యం కలిగిన తొట్లకొండ పై నేటి ప్రభుత్వం విశాఖపట్నం పరిపాలనా రాజధానిగా ప్రకటన చేస్తూ చారిత్రాత్మక తొట్లకొండ పై గ్రేహౌండ్ ఆఫీస్, గవర్నర్, ముఖ్యమంత్రి ప్రముఖుల కొరకు అతిథి గృహాల నిర్మాణాలు చేపట్టుటకు 300 ఎకరాలు కేటాయించుకుంటు రహస్య జీవో లను విడుదల చేశారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వం మాన్యుమెంట్ ప్రొటెక్షన్ చట్టానికి విరుద్ధం. దొంగచాటుగా శంకుస్థాపనలు చేయడాన్ని సీపీఐ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. నేటికీ దేశ, విదేశాలనుండి ఎంతో మంది పర్యాటకులు చారిత్రాత్మకమైన తొట్లకొండ ప్రాంతాన్ని సందర్శిస్తున్న తరుణంలో ప్రభుత్వం చారిత్రాత్మక కట్టడాన్ని నాశనం చేయడం రాష్ట్ర కేంద్ర ప్రతిష్ఠకు భంగం కలుగుచున్నదని వెంటనే ఈ ప్రతిపాదనను ఉపసంహారణ చేసుకోవాలని డిమాండ్ చేశారు. బుద్ధిష్ట్ మాన్యుమెంట్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు చేసిన విన్నపాన్ని కేంద్ర, రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎం. పైడిరాజు, బుద్ధిస్టు మాన్యు మెంట్స్ ప్రొటక్షన్ కమిటీ కన్వీనర్ కొత్తపల్లి వెంకటరమణ, కోకన్వీనర్ ఎం.మల్లయ్యరాజు, సభ్యులు ఎస్.చంద్రశేఖర్, బి.రమణ ఉన్నారు.

## విశాఖలో అభివృద్ధి పనులు

విశాఖపట్నం : మహా విశాఖపట్నంలో అభివృద్ధి పనులు అనగా రోడ్లు, కాలువలు, కమ్యూనిటీ హాల్స్, ప్రహరీ గోడలు, కల్యాణ మండపంలు మొదలగునవి 500 పనులకు గాను రూ. 53260.19 లక్షలు ఎస్టిమేట్ లు తయారు చేయుట జరిగినది. మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చే 28-12-2019 వ తేదీన పునాది రాయి కూడా వేయ బడినది. అభివృద్ధి పనుల చేయు నిమిత్తం వివిధ తేదీలలో టెండర్లను పిలుచుట జరిగినది. మరియు తక్కువ ధరకు వేసిన బిడ్డు కాంట్రాక్టర్లు/ఏజెన్సీలకు పనులు ఇచ్చుట జరిగినది. కానీ సుమారు 7 నెలలు గడిచిననూ పనులు మొదలు పెట్టని మరియు పనులు మొదలు పెట్టి అభివృద్ధి 25% కన్నా తక్కువ పని చేసిన కాంట్రాక్టర్స్ / ఏజెన్సీల వారికి కమిషనర్, జి.వి.యం.సి వారి ఆదేశముల ప్రకారము 169 పనులకు మరియు రూ. 2960.52 లకు సంబంధిత 169 కాంట్రాక్టర్స్/ ఏజెన్సీ లపై చర్యలు తీసు కొనుటకు అనగా వారు కట్టిన డిపాజిట్లు కోల్పోవుటకు, జి.వి.యం.సి పిలువబడే టెండర్లకు సుమారు 5 సంవత్స రాలు అనర్హులు చేయు నిమిత్తం, పై కాంట్రాక్టర్స్/ ఏజెన్సీ వారిని బ్లాక్ లిస్టులో పెట్టుటకు గవర్నమెంట్ వారికి సిఫార్సు చేయు నిమిత్తము జారీ చేయడం జరిగినది.

# ప్రజా సమస్యలు పట్టని... పాలకులకు గుణపాఠం తప్పదు

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ముగిసిన నిరసనలు**



దేవరాపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ దేశవ్యాప్తంగా వారం రోజులు పాటు చేపట్టిన నిరసన కార్యక్రమాలు బుధవారంతో ముగిశాయి. చివరి రోజున స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద భారీ ఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి సిహెచ్. రాజు మాట్లాడారు. మండలంలోని వెంకట రాజుపురం గ్రామంలో గతంలో పట్టాలు ఇచ్చిన వారి అందరికీ అన్లైన్ చేయాలని, చింతల పూడి, గర్సింగి, తామరబ్బ, వాలాబు పంచాయతీ లో గిరి జనులు సాగులో ఉన్న పోడు పారెస్టు బంజరు భూములు కు పట్టాలు ఇవ్వాలని, పట్టాలు ఇచ్చిన వారికి ఆన్లైన్ చేయాలని, రామాన్న పాలెం, బుచ్చంపాలెం, నెరేళ్ళపూడి, బోర్రచింత, పూలగరువు గ్రామాలుకు రోడ్డు సౌకర్యంతో పాటు గెడ్డలపై బ్రిడ్జిలు నిర్మిం చాలని, చింతలపూడి పంచాయతీ రేషన్ డిపోను మంజూరు చేయాలని, రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని వారు డిమాండ్ చేసారు. వారం రోజులు పాటు చేపట్టిన నిరసనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధా నాలను తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలు పట్టని పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ అరుణ్ చంద్ కు సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి దేముడు, సిహెచ్. లక్షణ, డి.శంకరావు, బి.తౌడన్న దోర, షేక్ అప్పాజీ, గోకాడ గురువులు, జె ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# వానప్రస్తం వృధాశ్రమం కి ఆర్థిక సహాయం



కంచరపాలెం : వానప్రస్తం వృధాశ్రమం కి జీవీఎంసీ 50 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు బుధవారం వానప్రస్తం వృధాశ్రమం వ్యవస్థాపకులు శ్రీనివాస్ కి ఐదువేల రూపా యల చెక్ ను అంద జేశారు. అదేవిధంగా జ్ఞానా పురంలో వున్న చర్చికి ఐదువేల రూపాయల విరాళం అందజేశారు. తన జన్మదిన వేడుకులు కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో నిరాడంబరంగా జరుపుకున్న ఆయన జన్మదిన వేడుకలలో భాగంగా తనవంతు సహకారంగా ఆర్థిక సహాయం అందజేయటం జరిగిందని తెలిపారు.

అనంతరం జ్ఞానాపురం మదర్ తెరిస్సా మిషనరీస్ ఆఫ్ చారిటీ ట్రస్ట్ వృధాశ్రమానికి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్య క్రమంలో వావిళ్ళపల్లి ప్రసాద్ సతీమణి డా.నిర్మల పాల్గొన్నారు

# ఐ.సి.డి.ఎస్ అర్బన్ -1 సిడిపిఓ గా ఝాన్సీరాణి



కంచరపాలెం : ఐ.సి.డి.ఎస్ అర్బన్ -1 ఇంచార్జ్ సి.డి.పి.ఓ గా ఝన్సీ రాణి నియమితు లయ్యారు. ఇటీవలే అర్బన్ -1 సి.డి.పి.ఓ గా విదులు నిర్వ హించిన ఎస్.పద్మవతి పదవి విరమణ పొందడంతో అర్బన్ -1 సి.డి.పి.ఓ గా టి.కనకదుర్గా ను నియమించిన అధికారులు ఆమెను స్త్రీ శిశు సంక్షేమ శాఖ మహిళా శక్తి కేంద్రానికి బదిలి చేశారు. ప్రస్తుతం పెందుర్తి అడిషినల్ సి.డి.పి.ఓ గా విదులు నిర్వహిస్తున్న ఝన్సీరాణి ని అర్బన్ -1 ఇంచార్జ్ సి.డి.పి.ఓ గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉతర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆర్ .అండ్ .బి కూడలి వద్ద నున్న ఐ.సి.డి.ఎస్ అర్బన్-1 కార్యలయంలో బుధవారం ఆమే బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా సెక్టార్ సూపర్ వైజర్ లతో సమిక్ష సమావేశం నిర్వహించారు.

# విశాఖ ప్రగతి పథంలో నడవాలి

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్**



మద్దిలపాలెం : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఎస్.వి.కె షిప్పింగ్ కంపెనీ లో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ వినాయకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారికి కొబ్బరికాయ కొట్టి, హారతి ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ గణేష్ ని ఆశీస్సులతో విశాఖ కార్యనిర్వాహక రాజధానిగా ప్రగతి పథంలో నడవాలని, సీఎం జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన ప్రజా సంక్షేమ ఫలాలు ఎటువంటి విఘ్నాలు లేకుండా ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన వ్యవసాయాధికారి



దేవరాపల్లి : మండల వ్యవ సాయాధికారిగా బీవీ సృజన బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎం. వాసుదేవరావు వేరొక ప్రాంతానికి బదిలీ అయ్యారు. చోడవరం వ్యవసాయశాఖ ఏ డీ కార్యాలయం టెక్నీకల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ఆమెను డిప్యూటేషన్ పై మండల వ్యవ సాయాధికారిగా నియ మితు లయ్యారు.

# అరబిందో కంపెనీ వద్ద మహిళా ఉద్యోగులు ధర్నా



పరవాడ : మండలం అరబిందో ఫార్మా కంపెనీ దగ్గర ఉద్యోగ మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు ముందు ఉన్న కాంట్ర ాక్టర్ మారడంతో కొత్తగా కాంట్రాక్ట్ తీసుకున్న ఒకవ్యక్తితమను విధుల నుంచి తొలగించాం నీతాము మొత్తం 75 మంది ఉన్నామని కొత్త కాంట్రాక్టర్ మారడంతో తమను మానిపించి స్థానికంగా ఉన్న మహిళను విధుల్లోకి తీసుకున్నారని ఆందోళన చేశారు తాము ఎక్కడో విజయనగరం శ్రీకాకుళం నుంచి పొట్టకూటి కోసం ఇక్కడికి వచ్చి పని చేసుకుంటే తమ ను తొలగించి స్థానికులు తీసుకున్నారని మొన్నటివరకు కరోనా పోరాడితే ఇప్పుడు పొట్టకూటి కోసం కంపెనీతో పోరాడవలసి వస్తుందని ఉద్యోగం తీసేస్తే తాము తమ కుటుంబం ఎలా బతకాలని కంపెనీ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు తమ గోడును కాంట్రాక్టర్ వినకపోవడంతో మీడియా ముందుకు రావాల్సి వచ్చిందని అన్నారు కాంట్రాక్టు అందుబాటులో లేకపోవడంతో అక్కడ ఉన్న సూపర్వైజర్ వాగ్వాదానికి దిగారు తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలంటూ నిరసన



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

కొయ్యూరు : కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలంటూ కొయ్యూరు మండలం డౌనూరు పంచాయితీ సచివాలయం వద్ద సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు వై.అప్పలనాయుడు మాట్లాడుతూ కరోనాతో బాధపడుతున్న ప్రజలను ఆదుకోవ డంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలమయ్యాయన్నారు. మెరుగైన వైద్యం కానీ భోజనాలు అందించలేదని విమర్శించారు. కరోనా వైరస్ వలన లాక్‌డౌన్ పేరుతో నష్టపోయారని, పనులు లేక అనేక అనేక మంది కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కేంద్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో ప్రతి కుటుంబానికి నెలకు 7500 రూపాయలు ఆరు నెలల వరకు ఇవ్వాలని, అలాగే ప్రతి మనిషికి రేషన్ 10 కేజీలు ఇవ్వాలన్నారు. దళితులు గిరిజనులపై దాడిని ఖండించాలన్నారు. జిఒ నెంబర్ 3ను అమలు చేయాలని, కార్మిక చట్టాలను కాపాడవలసిన బాధ్యత పాలక పార్టీలపై ఉందన్నారు. ఉపాధి హామీ పనులు 200 రోజులకు పెంచాలని, స్కీమ్ వర్కర్లు అయిన అంగన్వాడీ, ఆశ, మిడ్డేమిల్, హాస్టల్లో వర్కర్స్ బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సెస్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, నిరుద్యోగులు అందరికీ ఉపాధి చూపించాలని, నిరుద్యోగ భృతి కల్పించాలన్నారు. సాగుచేస్తున్న గిరిజనులందరికీ పట్టాలు ఇవ్వాలని, మారుమూల గ్రామాలకు రోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు గిరిజన సంఘం సభ్యులు జయశంకర్, సీతారామయ్య, చంద్రరావు, శంకర్, చిట్టిబాబు, అప్పారావు పాల్గొన్నారు.

# దివ్యాంగులపై దౌర్జన్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




అచ్యుతాపురం : దివ్యాంగు లపై దౌర్జన్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ స్వామి వివేకానంద విక లాంగుల అసోసియేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులు మేరుగు నూకరాజు డిమాండ్ చేశారు . బుధవారం ఆయన సంఘ సభ్యులతో కలిసి దివ్యాంగు లపై దౌర్జన్యాలు అరికట్టాలని పూడిమడకలో నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకా పల్లికి చెందిన విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపలి వీరబాబు పై దౌర్జన్యం చేసిన వ్యక్తిపై వికలాంగుల హక్కు చట్టం 2016 సెక్షన్ 92 (ఏ) తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో వై ఎర్రయ్య, మేరుగు సన్యాసిరావు, యజ్జల రాజారావు, వి తాతారావు తదితరులు ఉన్నారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిత తనిఖీ

దేవరాపల్లి : మండలంలోని కలిగొట్ల పి ఏ సి ఎస్ తో పాటు దేవరాపల్లిలోని పలు ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్ జి ఎస్ ఎన్ ఎస్. లీలావతి బుధవారం ఆకస్మిత తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడారు. అనుమతులు లేకుండా ఎవరైనా ఎరువులు విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్స్ కలిగిన దుకాణాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. అధిక ధరలకు ఎరువులు అమ్మినట్లు రుజువైతే వారి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆమె వెంట స్థానిక మండల వ్యవసాయ విస్తరణాధికారి ఎస్. కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## 2020 గ్రామ/వార్డు సచివాలయాల నియామక పరీక్షలు నిర్వహణ పై సమీక్ష




విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించుటకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వార్డు సచివాలయాల్లో కార్యదర్శులుగా విధులు నిర్వహించుటకు, 2020 సెప్టెంబర్ 20వ తేదీనుండి నియామక పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధం కావాలని జి.వి.యం.సి కమిషనర్ డాక్టర్ జి. సృజన అన్నారు. బుధవారం ఈ నియామక పరీక్షల పై పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ అమరావతి నుండిఅన్ని జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కమీషనర్ జివియంసి సంబంధిత అధికారులతో జి.వి.యం.సి సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ముందుగా పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఈ పరీక్షల యొక్క నియమ నిబంధనలు పై తెలిపిన విషయాలను జి.వి.యం.సి కమిషనర్ అధికారులతో కలిసి వీక్షించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 20 నుండి 26 వరకు జరగబోయే గ్రామ/ వార్డు సచివాలయం నియామక పరీక్షలకు క్లస్టర్ ఆఫీసర్లను, రూట్ ఆఫీసర్లను ఇప్పటికే నియమించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలకు అధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరవుతారని, విశాఖపట్నంలో 163 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ముఖ్యంగా కోవిడ్-19 వైరస్ వ్యాప్తి దృష్ట్యా, ఈ సంవత్సరం నిర్వహించబోతున్న ఈ పరీక్షలకు అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందస్తు జాగ్రత్త/అవగాహన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు థర్మల్ స్క్రీనింగ్, శానిటైజర్ లు ఏర్పాటు చేయాలని, 6 అడుగుల భౌతిక దూరం ప్రతి ఒక్కరూ పాటించే టట్లు వారికి అవగాహన పరచాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తనిఖీలలో కోవిడ్ లక్షణాలు కనిపించిన అభ్యర్థులను గుర్తించి ప్రత్యేకంగా ఒక గదిలో ఉంచి అక్కడే వారికి వ్రాత పరీక్ష నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పరీక్షల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు, ఇన్విజిలేటర్లకు, సిబ్బందికి మాస్కులు, శానిటైజర్ లు సరఫరా= చేయాలన్నారు. పరీక్షలు జరుగు హాల్లో పరీక్షకు ముందు, పరీక్ష తర్వాత తప్పకుండా శానిటైజర్ చేసే ఏర్పాట్లు చేయాలన్నారు. సంబంధిత క్లస్టర్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లుకు సూచించిన పరీక్షా కేంద్రాలను వెంటనే సందర్శించి పరీక్షల నిర్వహణకు కావాల్సిన మౌళిక సదుపాయాలను సరి చూడాలని కమిషనర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు పరీక్ష సామాగ్రి అందించడంలోనూ, ఈ పరీక్షలు నిర్వహించడంలోను ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించేటట్లు చూడాలని అదనపు కమిషనర్ సోమ నారాయణ ను కమిషనర్ ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో అదనపు కమిషనర్లు ఆర్. సోమన్నారాయణ, ఎ.వి.రమణి, గ్రామ/వార్డు సచివాలయాల నియామక పరీక్షలు సంబంధిత క్లస్టర్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాజాబాబుకు మాతృవియోగం



అనకాపల్లి : ఎన్టీఆర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంతులూరి వెంకట జగన్నాథ రాజు (రాజాబాబు) తల్లి ఉదయ కుమారి (90) మృతి చెందారు. గత ఎనిమిది మాసాలుగా వార్ధక్యం వలన అనారోగ్యంతో ఇంట్లోనే ఉంటున్నారు బుధవారం ఉదయం 8:30 గంటలకు అకాల మరణం చెందారు. ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రాజబాబు తండ్రి నరసింహరాజు 55 సంవత్సరాల క్రితమే చని పోయారు. బంధువులు దంతులూరి రామచంద్ర రావు మున్సిపల్ ఛైర్మన్ గా పని చేశారు దంతులూరి బంగారు రాజు సమితి ప్రెసిడెంటుగా పని చేశారు రాజకీయ కుటుంబం అవ్వడం వల్ల రాజబాబు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలంగా వ్యవహరించి ఎన్టీ రామారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ కి మొదట చైర్మన్ పని చేశారు కీర్తిశేషులు శ్రీమతి ఉదయ కుమారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢమైన సంతాపం తెలియజేసారు. అనంతరం నివాళులు అర్పించారు. వారు శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు బోలిశెట్టి శ్రీనివాసరావు కొణతాల శ్రీనివాసరావు నడిపల్లి గణేశ్వరరావు కర్రి బాబి ఆడారి గోవిందరావు దొడ్డి సత్య అప్పారావు చదరం కాశీ విశ్వేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు శానిటైజర్లు, మాస్కులు తప్పనిసరిగా వాడాలి



అనకాపల్లి : రోజు రోజుకు విజృభిస్తున్న కరోనా దరి చేరకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు సానిటీజర్స్, మాస్కులు తప్పనిసరిగా వాడాలని జై అనకాపల్లి సేన ప్రధాన కార్యదర్శి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు అన్నారు.బుధవారం జై అనకాపల్లి సేన పార్టీ అధ్యక్షుడు,ప్రముఖ సంఘ సేవకులు కొణతాల సీతారాం సహకారంతో 30వ రోజు తాళ్లపాలెం గ్రామంలో రెండు వందల మందికి సానిటీజర్స్, మాస్కులు పంపిణీ చేసారు.జై అనకాపల్లి సేన ప్రధాన కార్యదర్శి ఉత్తడా రామరాజు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సీతారాం అనకాపల్లి నియోజక వర్గంలో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. కరోనా విజృభిస్తున్న కారణం 30వ రోజు తాళ్లపాలెం గ్రామంలో పంపిణీ చేయడం జరిగింది అన్నారు.వైసీపీ నాయకులు లగిశెట్టి గణేష్ మాట్లాడుతూ ఇప్పటి పరిస్థితుల్లో తిండి కంటే జాగ్రత్తలు ముఖ్యమని,ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే మానవుడు మనుగడ సాధ్య మన్నారు. రాజకీయాలకు అతీతంగా కొణతాల సీతారాం చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శం అన్నారు.టీడీపీ నాయకులు ఉలింగల రమేష్ మాట్లాడుతూ జీవితంలో ఏది మనకు శాశ్వతం కాదు అనీ,ఎవరైనా తమ శక్తి కొలదీ సహాయం చేయడం మానవ ధర్మం అన్నారు. ఇటువంటి సేవ కార్యక్రమాలు సీతారాం గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో దాడి బుజ్జి, ఏస్.కె.ఉమర్ భాయ్, బొడ్డేడ మధు కుమార్,జోడా దిలీప్,అడపా నరేంద్ర, వైసీపీ నాయకులు చిన్ని జనార్ధన్, టీడీపీ నాయకులు చిన్ని కోటేశ్వరరావు, యరంసెట్టి రవి, బీజేపీ నాయకులు చిన్ని భూషణం,సేవకులు కొమ్మన యస్వంత్ అరుణ్ కుమార్,ప్రగడ మోహన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో మదర్ థెరిస్సా 110వ జయంతి వేడుకలు




గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య విద్యాప్రాంగణం గ్రంధాలయ విభాగం వారి ఆధ్వర్యంలో మదర్ థెరిసా 110 వ జన్మదినోత్స వాన్ని నిర్వహించారు. కళాశాల విద్యార్థినుల (గర్ల్స్ హాస్టల్ క్యాంపస్) వసతి గృహము నందు గల మదర్ థెరిసా విగ్రహానికి ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్,కళాశాల ప్రిన్సిపాల్, డా.ఆదిరెడ్డి రమేష్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. థెరిసా 110వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.రమేష్ ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రార్ధించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అని థెరిసా తన సేవలు ద్వారా నిరూ పించారు అనీ ప్రతీ ఒక్కరూ సేవాభావంతో సమాజానికి, మరీ ముఖ్యంగా పేదలకు సేవచేయడమే ఆమెకు మనం అందించే ఘన నివాళి అని అన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ విభాగాధిపతి కె.అశోక్ మార్ మాట్లాడుతూ మదర్ థెరెసా పేదలకు, వృద్ధులకు అందించిన స్వచ్ఛంద సేవల గురించి మాట్లాడారు.

నేటి తరం విద్యార్థులు మరియు యువత లో స్వచ్ఛంద సేవా గుణం అలవర్చడం ముఖ్యం మరియు అది భావి తరాలకు నేర్పడం అవసరం, అప్పుడే మానవత్వం కి విలువ ఉంటుంది అని అన్నారు. అలాగే క్యాంపస్ నందు గల గర్ల్స్ హాస్టల్ లో చీఫ్ వార్డెన్ శ్రీమతి సరిత ఆధ్వర్యంలో హాస్టలు సిబ్బంది మదర్ థెరిస్సా కు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మనం ఇతరులను చిరునవ్వుతో పలక రించాలని ఎందు కంటే ప్రేమ ప్రారంభ మయ్యేది చిరునవ్వుతోనే అని చెప్పేవారని, టన్నులకొద్దీ బోధనల కంటే చెంచాడు ఆచరణే మేలని మదర్ థెరెసా ఆచరించి చూపారని ఆదిత్య గర్ల్స్ క్యాంపస్ చీఫ్ వార్డెన్ శ్రీమతి సరిత అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది సి.హెచ్.వేణు, రామ చంద్రారెడ్డి, కె. వెంకట రమణ, సి.హెచ్. వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి వైఎస్ఆర్ అసరా అందించండి

**- ఎపిఎంలు పనితీరు మార్చుకోవాలి - రికవరీ పెంచాలి - ఐటిడి ఏపిఓ డా.వెంకటేశ్వర్ సలిజామల**



పాడేరు : వెలుగు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డా. వేంకటేశ్వర్ సలిజాముల స్పష్టం చేశారు. బుధవారం ఐటిడి ఏ కార్యాలయం సమావేశ మందిరంలో వెలుగు ఏరియా సమన్వయ కర్తలు, డిపిఎంలు, ఎపిఎంలతో బ్యాంకు లింకేజీ, బుక్ కీపింగ్, విడివికెల నిర్వహణ, సంఘాలు బలోపేతం, రుణాల రికవరీ, ఉన్నతి అమలు తదితర వెలుగు ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి వై స్ ఆర్ ఆసరా అందించాలని ఆదేశించారు. గిరిజన మహిళల నిరక్షరాస్యతను ఆసరాగా తీసుకుని స్వయం సహాయక సంఘాల పుస్తకాలు సక్రమంగా నిర్వహించకపోతే తీవ్రమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. గిరిజన మహిళల జీవన ప్రమాణాలు మెరుగు పరచాలన్నారు. సామాజిక పెట్టుబడి నిధి కికవరీపై ఆరా తీసారు. వచ్చే నెల 20 వతేదీ నాటికి మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాలు తిరిగి చెల్లింపులు గణనీయంగా పెరగాలని చెప్పారు. కొన్ని మండలాల్లో రికవరీ బాగా చేసారని, మరికొన్ని మండలల్లో సక్రమంగా రికవరీ చేయకపోవడంపై ఆరా తీసారు. ఎపి ఎంలు, సిసిలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేసారు. వెలుగు ఎపి ఎంలు , క్షేత్ర స్థాయి సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. కోవిడ్ పై తగిన వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకుని విధులు నిర్వహించాలన్నారు. శానిటైజర్లు వినియోగించాలని సూచించారు.ఈ సమావేశంలో వెలుగు ఎపిడి, ఎం.నాగేశ్వరరావు, ఎసిలు సత్యంనాయుడు, ఎస్. ప్రభాకర్, కె.అన్నపూర్ణ, ఎపిఎంలు శ్రీనివాస్, జంపరంగి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులకు వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించటమే తప్ప

## వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కనిపించటం లేదా?



భీమునిపట్నం : స్థానిక అవంతి క్యాంపు కార్యాలయంలో మంగళవారం వైసీపీ సీనియర్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎస్.కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒక సంవత్సరం తిరగక ముందే 90 శాతం పథకాలు అమలు చేసే ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి చెందుతుంది అని అన్నారు. పార్టీలకు అతీతంగా నవరత్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయటం జరిగిందని. ఆ యొక్క పథకాలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేసారని అన్నారు. ఇన్ని పథకాలు అందజేస్తే టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజుకి కనిపించటం లేదా అని ప్రశ్నించారు.ఈ పథకాలు మీ బందువులకు అంది ఉంటాయి, మీరు గాని బహిరంగ సభకు వస్తే వారం రోజులలో తిరగక ముందే నిరూపిస్తామని సవాలు విసిరారు. వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపిల్లి ప్రసాద్ మాట్లాడుతూ గత భీమిలి నియోజకవర్గం టీడీపీ ప్రతిపక్ష నాయకులు గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల కాలంలో భీమిలి తగరపువలస లో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసారో గుర్తు తెచ్చుకోండి, ఈ సంవత్సర కాలంలో మా ముఖ్యమంత్రి .వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం స్థానిక ఎం.ఎల్.ఏ అవంతి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో టీడీపీ 5 సంవత్సరం లలో చేసిన అభి వృద్ధి పనులను ఒక సంవత్సర కాలంలో అవంతి చేసి చూపించారని వైసీపీ 2 వ వార్డు జగ్గుపిల్లి ప్రసాద్ అన్నారు. ఎటువంటి చర్చకైనా మా వైసీపీ ప్రభుత్వం తరపున మేము వస్తాం మీరు కూడా దమ్ముంటే చర్చకు రావాలని సవాలు విసిరారు. గంట నూకరాజు ప్రతిరోజు వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించటమే తప్ప వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కనిపించటం లేదా అని ప్రశ్నించారు. మొన్న జరిగిన టీడీపీ కోర్ కమిటీ సమావేశంలో టీడీపీ నాయకులు మండల ప్రజాపరిషత్ కార్యాలయం ను ఎవరికీ చెప్పకుండా కూల్చి వేశారని ఆరోపణలు చేసారు. ఆ భవనం శిధిల అవస్థలో ఉంది కాబట్టి తొలగొంచారని దానిని కూడా రాజకీయం చేయటం ఎంత వరకు సభవుని ప్రశ్నించారు. ఇదివరకు భీమిలి లో ఉన్న పురాతన డచ్ కట్టడాలను తొలగించినప్పుడు మీరు ఏమి చ్ఛేసారని అప్పుడు మీకు గుర్తుకు రాలేదా అదే స్థానం లో అప్పటి మంత్రి గంట శ్రీనివాస రావు భవనం నిర్మించినప్పుడు మీరు నిద్ర పోయారా అని ప్రశ్నించారు. ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నూకరాజు మత్స్యకార నాయకుడిగా ఉండి మత్స్యకారుల తాటా తీస్తా అన్న మీ నాయకుడు చంద్ర బాబు నాయుడు అన్న మాటలు మీకు వినపడలేదా కనిపించ లేదా అని ప్రశ్నించారు.. మత్స్యకారుల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.. ఈ రోజు మత్స్యకారుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మత్స్యకారులు ఇతర రాష్ట్రాలకు వలసలు పోకుండా ఉండడానికి జిల్లాకొక ఫిషింగ్ జెట్టి నిర్మించి వారికి ఎంతగానో సహాయ సహకారాలు అందిస్తున్న విషయం నీకు తెలియటం లేదా మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ పెంచిన విషయం, వేట నిషేధ సమయం లో రూ.10 వేలు వేసిన సంగతి మర్చి పోయి మాట్లాడుతున్నారా ఇది అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు.. అక్రమాని చిన్న బాబు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు గా చిట్టివలస స్మశాన వాటిక అభివృద్ధికి గత ప్రభుత్వంలో మంజూరు అయిన సొమ్ము ఎంత ఖర్చుపెట్టారు ఎంత అభివృద్ధి చేశారు చూపించండి దీనిపై చర్చకు వస్తా అని సవాలు విసిరారు. అదే సమస్యను మా మంత్రివర్యులు దృష్టికి తీసుకువెళ్ళగానే వెంటనే స్పందించి ఆ సమస్యను పరిష్కరించటానికి ముందుకు వచ్చారని చెప్పారు. చిల్లపేట చెరువుని అభివృద్ధి చేస్తానని శంఖుస్థాపన చేసి ఎటువంటి అభివృద్ధి చెయ్యకుండా వదిలేసినా సంగతి మర్చిపోయారా ఇప్పుడు ఆ చెరువుని మా వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసుపల్లి కొండబాబు, కదిరి ఎల్లాజీ, జీవి రమణ, కె. రామ సూరప్పుడు, గుండాసు మధు నాయుడు. జీరు శ్రీనివాస రెడ్డి, చెల్లూరి గౌరి నాయుడు, బాకీ వెంకట రమణ రెడ్డి, పందిరి విజయ్, ఎల్లాజీ, టాగూర్, తమ్మినా అశోక్, చంద్ర మౌళి, చింతగుంట శివ, వి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాల పరిశీలన



**భవన నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపిడిఒ డేవిడ్‌రాజు**

గొలుగొండ : బుధవారం గుండుపాల గ్రామంలో సచివాలయ నిర్మాణం, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలను గొలుగొండ ఎంపిడిఒ డేవిడ్‌రాజు పరిశీలించారు. అనంతరం సచివాలయ సిబ్బంది, వాలం టీర్లతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో...

కార్యదర్శి నాగేంద్రకుమార్, వైసిపి నాయకులు జాగు రామకృష్ణ, మగ్రి శివరాజ్‌కుమార్, హైస్కూల్ చైర్మన్ ఎం.నాగేశ్వర రావు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటీసీ కృష్ణంనాయుడు మృతి

## వైసీపీ నాయకులు సానుభూతి



పరవాడ : ప్రస్తుత సమయంలో సేవా తత్పరుడు, నిజాయితీపరుడైన చీపురుపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు కూండ్రపు కృష్ణంనాయుడు (పెద్దింటి) మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈయన మరణం అతని కుటుంబానికి తీరని లోటు అని వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, పరవాడ మాజీ సర్పంచ్ చుక్కరామునాయుడు అన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ, కుటుంబ సభ్యులకు పైలా,చుక్కా తమ ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.

# భారతదేశ సర్వ సంపదలను విదేశాలకు దానం చేయొద్దు

## -ప్రధాని మోదీ పై సీపీఎం ధ్వజం


నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

గాజువాక: భారతదేశ సర్వ సంపదలను విదేశాలకు దానం చేయొద్దు అంటూ ప్రధాని మోదీ పై గాజువాక సీపీఎం ధ్వజ మెత్తింది. బుధవారం గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో గాజువాక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలపై సి.పి.ఎం. ఆందోళన కార్యక్రమంకు ప్రజలు భాగస్వాములు కావాలని చేస్తున్న ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ గాజువాక జోన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం. రాంబాబు, ఏపీ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు జి.సుబ్బారావు, కెవిపిఎస్ సుబ్బన్న, కిరీటం, కె.వి.రమణ, గొలగాని అప్పారావులు పాల్గొని మాట్లాడుతూ, భారతదేశ సర్వసంపదలు విదేశాలకు దానం చేయొద్దని, ప్రజలకు తిండి పెట్టి, - వైద్యం చేయించి,ఉపాధి కల్పించాలని ప్రధాని నరేంద్రమోడీ ని కోరారు. కరోనా వైరస్ మహమ్మారి వల్ల కష్టాలలో ఉన్న ప్రజలకు వైద్యం లేదు ఆర్థిక సహకారం లేదు. కుట్రలు కుతంత్రాలలో మోడీ మిత్రబృందం, దేశద్రోహం, రైతు, ప్రజాద్రోహం, చేస్తున్నారన్నారని మండిపడ్డారు. మోడీకి జగన్మోహన్ రెడ్డి కూడా తోడయ్యారు అని అన్నారు. కరోనా వైరస్ మహమ్మారి వలన రాష్ట్రం, దేశం, అల్లాడుతుంటే భడా పెట్టుబడిదారులకు ప్యాకేజీలు ఇస్తున్నారని ఆవేదనలను వ్యక్తం చేశారు.

దేశంలో, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ లకు అన్యాయం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మార్వో ద్వారా ప్రధాని మోదీ కి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కువినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నర్సింగరావు, నాయుడు, నాగరాజు, మీనాక్షి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు



గాజువాక : నియోజకవర్గం 65వవార్డ్ లో సంజీవ్ కాలనీ కమ్యూనిటీ హల్ వద్ద 65 వ వార్డ్ జనసేన-బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీమతి రెయ్య రత్న ఆధ్వర్యంలో మదర్ థెరిసా 110వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెయ్య రత్న మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అంటూ ప్రజలతో మమేకమై ఎప్పుడూ సేవాకార్యక్రమాలు చేసుకుంటూ ప్రజాదరణ పొంది నేటి సమాజంలో మహిళలందరికీ కూడా ఆదర్శంగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి మదర్ థెరిసా అని కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు మనంమందరం కృషి చేయాలని కోరారు. జనసేనాపార్టీ అధ్యక్షుడు పవన్కల్యాణ్ ఆదేశాల మేరకు, గాజువాక జనసేనాపార్టీ కన్వీనర్ కోన తాతారావు సూచనల మేరకు ఈ జయంతి వేడుకలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ జనసేన అధికార ప్రతినిధి సడే రామారావు, పెద్దలు పైలా దేవరాజ్ తెప్పల చిరంజీవి వార్డ్ ఉపాధ్యక్షులు ఢిల్లీ జనసేన నాయకులు మజ్జి వాసు, పెతకంశెట్టి సన్యాసి నాయుడు, సీరం రమేష్ కేల్ల జగదీష్ ,సత్యం, సీరం రమేష్ , బద్రి ,యు హెచ్ హెచ్ టీం శ్రీను రమేష్ జగదీష్ వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిసిసి హమాలీల కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ 26, 27 తేదీల్లో పనులు బంద్



అనంతగిరి : కాశీపట్నం జిసిసి గిడ్డంగి వద్ద కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం హమాలీలు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ జిల్లా కార్యదర్శి జి, వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ విశాఖ జిల్లాలోను మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లై జి సి సి హమాలీలకు సుమారు ఐదు వేల మంది ఉన్నార., వీరంతా రాష్ట్రంలో ఉన్న రెండు కోట్ల తెల్ల రేషన్ కార్డు ప్రజలకు రేషన్ సరుకులు సరఫరా చేయడంలో చాలా కష్టపడుతున్నారు. రాష్ట్రంలో ఉన్న 270 మండల స్టాక్ పాయింట్లు వద్ద అనేక ఇబ్బందులు పడుతూ పనులు చేస్తున్నారు . వీరికి కూలి రేట్లు పెంచుతూ తూ జనవరి 2020 నుండి నూతన ఎగ్రిమెంట్ రాష్ట్ర ప్రభుత్వం చేయవలసి ఉంది , కానీ ఏడు నెలలు పూర్తయినప్పటికీ నేటికీ హమాలీల పట్ల నిర్లక్ష్యంగా గా ఉంటూ కూలి రేట్లు పెంచకుండా కాలయాపన చేయడం విచారించదగ్గ విషయం, అందువలన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హమాలీలు అందరూ ఈరోజు రేపు అనగా 26 27 తేదీల్లో గిడ్డంగుల వద్ద పని బంద్ చేసి సమ్మెలోకి రెండు రోజులపాటు వెళ్తారని తెలియ జేస్తున్నాము. కరోనా సమయములో రాష్ట్ర ప్రజలకు బియ్యము,సెనగలు, కందిపప్పు నిత్యవసర వస్తువులు అందించడంలో హమాలీలు కష్టపడు తున్నారు. హమాలీలు భయపడుతూనే రెడ్ జోన్ వంటి ప్రాంతాలకు సైతం వెళ్లి ఆహార ధాన్యాలు అందిస్తున్నారు. అయి నప్పటికీ వీరి కష్టాన్ని గుర్తించకుండా కూలి రేట్లు పెంచకుండా కాలయాపన చేయడం సరైంది కాదని విన్నవించుకుంటున్నాను హమాలి లందరికీ ఇన్సూరెన్స్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి రేషన్ సరఫరా చేయాలని కొత్త విధానంలో హమాలీ లందరికీ పనికి భద్రత కల్పించాలని. జనవరి 2020 నుండి కూలి రేట్లు పెంచుతూ కొత్త జీవో ను తక్షణం విడుదల చేయాలని జనవరి నెల నుండి ఇ హమాలీలకు ఎరియర్స్ రూపంలో బకాయిలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మేస్త్రి డుంబు మరియు రవి స్వామి మరియు హమాలీల అందరూ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన




గొలుగొండ : సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రతీ కుటుంబానికి రూ.7500లు ఆరు నెలల పాటు ఇవ్వాలన్నారు. ప్రతీ ఒక్కరికి 10 కేజీల బియ్యం, ఆహార సరుకులు అందజేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పెంచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, మహిళలపై దాడులను అరికట్టాలన్నారు. కార్మిక చట్టాలు రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. అన్ని పిహెచ్‌సిల్లో కరోనా పరీక్షలు చేయాలని, కరోనా వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్స అందిం చాలన్నారు. అనంతరం తహశీల్దార్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.మల్లేసు, లక్ష్మణరావు, అప్పారావు, టి.వెంకటేశ్వర్లు, టి.అప్పలరాజు, శివ, నీలాపు అర్జున్, జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల బాబు పాలనలో విధ్వంసం

అధికారం పోయాక విధ్వంసం కలలు వస్తున్నట్టున్నాయి.. నిన్నా, మొన్నా టిడిపి అధినేత చంద్రబాబు తన జూమ్ కాన్ఫెరెన్స్‌లో విధ్వంసం అనే ఒక కొత్త పదం ఖాయం చేశారు. జగన్ గారి డిఎన్ఎలో విధ్వంసం వుందని, విధ్వంసంకు ఆయన మారు పేరు అని విమర్శలు చేశారు. సాధారణంగా రాత్రి పూట పీడకలలు వస్తుంటాయి, నిద్రలేచిన తరువాత చూస్తే మామూలుగానే వుంటుంది, కానీ పీడకలల వల్ల వచ్చిన వణుకు పోదు. అలాగే చంద్రబాబుకు పద్నాలుగు నెలల కిందట అధికారంకు దూరమైన వైనంను జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రజల మద్దతుతో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన శ్రీ వైయస్ జగన్ పాలనను చూసి తట్టుకోలేక పోతున్నారు. అందుకే ప్రతిరోజూ ఆయన పాలనపై రకరకాలుగా తన వ్యతిరేకత చూపుతున్నారు. తాజాగా ఆయన ఉపయోగించిన విధ్వంసం అనే మాటకు చాలా ఖచ్చితమైన అర్థం వుంది. ఈ రాష్ట్రంలో ఏ రూపంలో విధ్వంసం జరిగిందో చంద్రబాబు చెప్పాలి? 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు వర్చ్యువల్ ప్రపంచంలోనే వున్నారు. అలాగే తనలాగానే ప్రజలు కూడా తాను సృష్టించిన వర్చ్యువల్ ప్రపంచంలో వుండాలని కోరుకున్నాడు. వృద్ధాప్యంలోకి వచ్చిన తరువాత తన వారసులను సెటిల్ చేయాలనే తపన మొదలవుతుంది, దానిలో భాగంగానే చంద్రబాబు అమరావతి పేరుతో భారీగా సొమ్ము వెనుకేసుకోవాలని ప్రయత్నించాడు. ప్రజలు వర్చ్యువల్ ప్రపంచంలో బతికేలా అలవాటు చేయాలని ప్రయత్నించాడు. దేశ చరిత్రలో నిలిచిపోయేలా ఒక మాఫియా పాలనను, సువర్ణాక్షరాలతో నిలిచిపోయేలా తన పాలనను లిఖించుకున్నాడు. ఈ విషయంలో ఏ రికార్డులో అయినా చంద్రబాబు పేరు నమోదు చేయవచ్చు అన్నారు. ఒక నిర్దిష్టమైన వ్యవస్థలు లేకుండా చేసుకుంటూ వచ్చి, రూ.3.20 లక్షల కోట్లు అప్పులు చేశాడు. రాష్ట్ర ప్రజల నెత్తిమీద అప్పులు పడేసి వెళ్ళిన ఈ వ్యక్తి ఈ రోజు విధ్వంసం గురించి మాట్లాడుతున్నాడు. ఈ ప్రభుత్వం ఏ విషయంలో విధ్వసంకు పాల్పడిందో అడిగితే, ఒక్క చిన్న అంశాన్ని కూడా చూపలేక పోతున్నాడు. ప్రజలకు ఉత్తమ పాలనను అందిస్తూ, సంక్షేమాన్ని డోర్ డెలివరీ వరకు తీసుకు వెళ్ళడం విధ్వంసమా? వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి పాలనను ప్రజలకు చేరువ చేయడం విధ్వంసమా? సంతృప్తకర స్థాయిలో ప్రభుత్వ పథకాలను అందించడం విధ్వంసమా? ప్రతిపైసా కూడా నేరుగా అర్హులైన లబ్ధిదారుల చేతుల్లోకి వెళ్ళేలా చేయడం విధ్వంసమా? వీటికి చంద్రబాబు సమాధానం చెప్పాలి అని సజ్జల నిలదీశారు.

**టీడీపీని ఇక జూమ్ పార్టీ అనాలా..?** : ప్రజల్లో ఉంటే పార్టీ అంటారు. ప్రజల్లో నడిస్తే నాయకుడు అంటారు. ప్రజల కోసం పనిచేస్తే అధికారం ఇస్తారు. మరి తానుగానీ, తన పుత్రరత్నంగానీ ప్రజల్లోకి రావటానికే భయపడితే అటువంటి పార్టీని ఏమనాలి..? జూమ్ పార్టీ అనాలా..? వీడియో కాన్ఫరెన్స్ పార్టీ అనాలా... ? అని సజ్జల ప్రశ్నించారు. రోజూ ప్రెస్ మీట్ పెట్టే రాక్షస బలం చంద్రబాబు నాయుడికి ఉందని అర్థమవుతోందికానీ, దాన్ని భరించే శక్తి ఎవరికీ ఉండదు. ఈ వీర సుత్తిలో ఒక నిజమైనా మాట్లాడతారా.. అంటే అదీ లేదు... అని ఎద్దేవా చేశారు.

**అరటి, చెరుకు తోటలు తగలబెట్టించింది మీరు కాదా..** : బసుల్ని తగలబెట్టిస్తే తప్ప సమ్మె చేసినట్టు కాదని, తునిలో రైలు తగలబెట్టాలని ఆదేశించిన వ్యక్తి ఈరోజున వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. అమరావతిలో రూ. 2,150 కోట్లు ఖర్చు పెడితే అంతా పూర్తయ్యేదంటున్న చంద్రబాబు నాయుడు.. రైతులకు ఇవ్వాల్సిన ఇళ్ళ స్థలాల ప్లాట్లు, కమర్షియల్ ప్లాట్లకు డ్రైనేజీ, నీరు, కరెంటు, రోడ్లకు రూ. 10 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతుందని అర్థం చేసుకోబట్టే కదా.. వారికి అధికారంలో ఉన్న 5 ఏళ్ళలో ప్లాట్లు కూడా డెవలప్ చేయకుండా వదిలేశారు అని విమర్శించారు. కాబట్టే, బాబు వీటిలో ఏ ఒక్క సామాజికవర్గానికి ప్రతినిధి కాడు. కాలేడు కూడా.. ఇక మిగిలింది ఏమిటి.. రాజకీయ సన్యాసం మాత్రమే అని సజ్జల చెప్పారు.

**ఉత్తరాంధ్ర, రాయలసీమలో అడుగు పెట్టే హక్కే బాబుకు లేదు** : వికేంద్రీకరణను వ్యతిరేకించిన చంద్రబాబు-అటు ఉత్తరాంధ్ర, ఇటు రాయలసీమ జిల్లాల్లో అడుగు పెట్టే హక్కునే కోల్పోయాడు. విజయవాడను, గుంటూరును కూడా తన స్వార్థం కోసం చంపేసి ఈ రెండింటికీ 30 కిలో మీటర్ల దూరంలో ఎవరూ ఊహించని ప్రాంతంలో బినామీలతో భూములు కొనిపించి వాటికి రేట్లు పెరగాలని ఆయన చేస్తున్న ఆందోళనకు చివరికి విజయవాడ, గుంటూరు ప్రజల మద్దతు కూడా లేదని చెప్పారు. మరి ఇప్పుడు టీడీపీని పేరు మార్చి.. జూమ్ పార్టీ అని పెట్టుకుంటే బాగుంటుందని చంద్రబాబుకు సజ్జల సలహా ఇచ్చారు.

**బాబు హయాంలో జరిగిన విధ్వంసం ఇప్పుడు జరగటం లేదనే బాధేమో..** : కరోనా సమయంలోనూ, తాజాగా వరదల్లో కూడా నడిచివెళ్ళి ప్రజలకు సేవలు అందిస్తున్న వాలంటర్ల వ్యవస్థ అందరి ప్రశంసలు అందుకుంటోంది. రాష్ట్రంలో పద్నాలుగు నెలల్లో రూ.59వేల కోట్లు నేరుగా ప్రజలకు అందించడం ద్వారా లబ్ధి చేకూర్చాం. ఏడాది కాలంలో రూ.40వేల కోట్లు ప్రజలకు పలు సంక్షేమ పథకాల ద్వారా అందించాం. ప్రతినెలా ఒకటో తేదీనే ఎనభై శాతం వరకు నేరుగా పెన్షనర్ల చేతికే సొమ్మును అందిస్తున్నాం. ఇదే చంద్రబాబు హయాంలో అయితే నెలలో ఏ రోజు పెన్షన్ అందుతుందో తెలియని పరిస్థితి. అమ్మ ఒడి, చేయూత, ఆసరా ఇలా అన్ని పథకాలు ఇక్కడ బటన్ నొక్కితే అక్కడ లబ్ధిదారుల ఖాతాలకే నేరుగా జమ అవుతోంది. గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు సేవలు అందుబాటులోకి తెచ్చాం. ఇది విధ్వంసం అని చంద్రబాబు అనుకుంటున్నారా? బహుశా తన హయాంలో జరిగినంతగా విధ్వంసం ఇప్పుడు జరగడం లేదని చంద్రబాబు అనుకుంటున్నాడు. (

**పక్కరాష్ట్రంలో వుండి కరోనా గురించి బాబు మాట్లాడుతున్నారు...** : కరోనా వచ్చిన నాటి నుంచి చంద్రబాబు ఎక్కడ వున్నారు? మీ వృద్ధాప్యం వల్ల హైదరాబాద్‌లో వుండిపోయారు. మరి మీరు ఎన్నో ఆశలు పెట్టి రాజకీయాల్లోకి తీసుకు వచ్చిన మీ కుమారుడు లోకేష్ యువకుడే కదా? ఎందుకు పక్కరాష్ట్రంలో కూర్చుని ఉన్నారు? మేం ప్రతిపక్షంలో వున్నప్పుడు నిరంతరం ప్రజల్లో వుండే జగన్ గారిపై అనేక విమర్శలు చేశారు. ఇప్పుడు మీరు ఎక్కడ వుండి జూమ్ సమావేశాలు పెడుతున్నారు? ఆనాడు కృష్ణా కాలువ గట్టున, ఎవరిదో కబ్జా చేసి అక్రమంగా కట్టిన ఇంట్లో వున్న మీరు పదేపదే వైయస్ జగన్ గారిని ప్రశ్నించారు. కనీసం జూమ్ కాన్ఫరెన్స్ లు అయినా ఇక్కడి నుంచి ఎందుకు చేయడం లేదు? అని సజ్జల ప్రశ్నించారు. రాష్ట్రంలో కరోనా కేసులు రోజుకు పది వేలు బయటకు వస్తున్నాయని వాపోతున్న చంద్రబాబు-రికవరీ రేటులోగానీ, క్వారంటైన్ సదుపాయాల్లో గానీ దేశంలోనే మెరుగైన రాష్ట్రాల్లో ఏపీ ఉందన్న నిజాన్ని ఎందుకు మాట్లాడటం లేదు అని ప్రశ్నించారు.

**జగన్ చేతల మనిషి.. మీ తప్పుడు విమర్శలను పట్టించుకోరు..** : ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, వాటి ఫలాలు ప్రజలకు అందడాన్ని ఎలా అడ్డం కొట్టాలి అని చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడు. పూర్వం మహాయజ్ఞం జరుగుతుంటే, రాక్షసులు పై నుంచి దానిలో వ్యర్థాలను వేసి చెడగొట్టేవారు. అలాగే చంద్రబాబు కూడా రోజూ జూమ్ కాన్ఫరెన్స్‌లు పెట్టి, మంచిగా జరుగుతున్న పాలనపై తప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. సీఎం జగన్ గారు చేతల మనిషి , మీరు చేస్తున్న తప్పుడు విమర్శలను ఆయన పట్టించుకోవడం లేదు. వేరే రాష్ట్రంలో కూర్చుని జూమ్‌లో ప్రతిరోజూ ఒక్కో సెక్షన్‌తో మీటింగ్‌లు పెట్టుకుంటూ అడ్డగోలు విమర్శలు చేస్తున్నాడు.

**బాబు లిటిగెంట్ మాదిరిగా తయారయ్యాడు...** : ఆఖరికి లిటిగెంట్‌ల మారిదిగా కోర్ట్ లను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం చేసే ప్రతి పనిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. ప్రారంభంలో కరోనా పరీక్షలపై విమర్శలు చేశాడు, ఇప్పుడు కరోనా పాజిటీవ్ కేసులు ఎక్కువగా రావడం పైన కూడా విమర్శలు చేస్తున్నాడు. డబ్ల్యుహెచ్‌ఓ నిబంధనల ప్రకారమే ప్రభుత్వం రెడ్ జోన్‌లలో పరీక్షలు చేస్తోంది. కరోనా ప్రభావిత ప్రాంతాల్లో ఎక్కువ టెస్ట్‌లు చేస్తుంటే పాజిటీవ్ కేసులు బయటపడుతున్నాయి. ఇటువంటి ప్రతిపక్షంను ఎక్కడా చూడలేదు. చంద్రబాబుకు ఏ ప్రజాస్వామిక విలువలపైనా గౌరవం లేదు. అసలు ప్రజాస్వామ్యంపైనే చంద్రబాబుకు గౌరవం లేదు. తెలుగుదేశం పార్టీని సైతం కెమేరాలను నమ్ముకున్న పార్టీగా మార్చాడు.

**అమరావతిలో ఏ రైతుకూ అన్యాయం జరగదు...** : అమరావతి ఉద్యమం 250 రోజులు దాటిందని చంద్రబాబు ప్రచారం చేస్తున్నాడు. తన బాధను మొత్తం ఊరి బాధ చేయాలని చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నాడు. అమరావతిని అడ్డం పెట్టుకుని తన బినామీలతో కొనుగోలు చేయించిన వేలాది ఎకరాల భూమికి ఇప్పుడు వికేంద్రీకరణ వల్ల విలువ పోతుందనే బాధతో చంద్రబాబు వున్నాడు. ఆ బాధ ఏమిటో స్పష్టంగా బయటకు చెప్పుకోలేక చంద్రబాబు విలవిలలాడుతున్నాడు. అందుకే తన సమస్యను మొత్తం రాష్ట్ర సమస్యగా మార్చాలని ప్రయత్నిస్తున్నాడు అని సజ్జల అన్నారు.

2019 నవంబర్ నాటికి వున్న లెక్కల ప్రకారం అమరావతిలో 28,526 వేల మంది రైతుల నుంచి 34,385 ఎకరాలను ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్‌లో తీసుకుంది. దీనిలో 30,913 ఎకరాలు పట్టాభూమి. 2,671 ఎకరాల భూమి అసైన్డ్ భూములు వున్నాయి. ఈ అసైన్డ్ భూములను కూడా తెలుగుదేశం బినామీలు దళితులను బెదిరించి, ప్రలోభపెట్టి కొనుగోలు చేశారు. దీనిపై రాజధానిలోని అసైన్డ్ రైతులు కూడా సంతోషంగానే వున్నారు. రాజధానిలో ఎకరం లోపు భూములు ప్రభుత్వానికి ఇచ్చిన వారు 19,970 మంది రైతులు వున్నారు. మొత్తం 5 వేల ఎకరాల లోపు భూములు ఇచ్చిన రైతులు 27,347 మంది వున్నారు. మిగిలిన వారు పెద్ద రైతులు. భూములు ఇచ్చిన రైతుల్లో 10,050 మంది సీఆర్‌డిఎ కు తమ భూములు ఇచ్చే ముందే ఇతరులకు అమ్మేసుకున్నారు. ప్రభుత్వం కేటాయించిన ప్లాట్ లకు గానూ 7500 రైతులు అమ్మేసుకున్నారు. మొత్తం మిగిలింది సుమారు 11 వేల మంది రైతులు వుంటారని అంచనా. వీరికి మరింత న్యాయం చేయడానికి కౌలును మరో అయిదేళ్ళ పాటు ఇవ్వాలని, రైతుకూలీలకు పెన్షన్ అయిదు వేలు చేయడం, అసైన్డ్ భూముల వారికి న్యాయం చేయడం వంటి నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

**అమరావతిలో బాబు కెమెరా ఉద్యమం చేయిస్తున్నాడు..** : ఇంకా రాజధాని ప్రాంతంలో భరించలేనంత బాధతో రైతులు ఎక్కడ వున్నారు? రాజధానిని పూర్తిగా తీసేయడం లేదు. ఈ ప్రాంతంలో జనాభా పెంచడం కోసం పేదలకు ప్లాట్లు ఇవ్వాలని ప్రయత్నం చేస్తే, దానికి కూడా చంద్రబాబు అడ్డం పడుతున్నాడు. చంద్రబాబు సీఎంగా వున్నప్పుడు ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించి ఏం ప్లాన్ చేశారు? అమరావతి రాజధాని నిర్మాణంకు రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు అవుతుందని చంద్రబాబు అన్నారు. అది అర్థం చేసుకోబట్టే మంగళగిరిలో చంద్రబాబు కుమారుడిని ప్రజలు ఓడించారు. అది అర్థం చేసుకోకుండా చంద్రబాబు ఇంకా అమరావతిలో కెమేరా ఉద్యమం చేస్తున్నారని సజ్జల విమర్శించారు.

**చంద్రబాబు తన కులానికి కూడా అన్యాయం చేస్తున్నాడు...** : కరోనా వల్ల ఏర్పడిన సంక్షోభ సమయంలో ప్రజలకు సేవలు అందించే ఆసుపత్రుల విషయంలో చంద్రబాబు ప్రజానాయకుడిగా వ్యవహరించడం లేదు. తనకు ఏ కులంతోనూ సంబంధం లేదని చెబుతూనే తన వైఖరితో తన సొంత కులానికి కూడా చంద్రబాబు అన్యాయం చేస్తున్నాడు. రాజకీయం అనేది కులాలపై ఆధారపడి చేయకూడదు, తన స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను కూడా పక్కకుపెట్టేశాడు. తన కులానికి కూడా అన్యాయం చేసుకుంటూ, మిగిలిన అందరూ తెలియకుండానే ఆయన కులాన్ని అనుమానించేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నాడు అని సజ్జల విమర్శించారు.

**కులం చూడం, పార్టీ చూడం.. అందరికీ సంక్షేమ ఫలాలు** : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఎక్కడా ఎవరి కులం చూడటం లేదు. రైతులు, డ్వాక్రా గ్రూపుల్లో ఏ కులం వారు వున్నారు? వారిలో అన్ని కులాలు వున్నాయి. వారందరూ ప్రభుత్వం వల్ల లబ్ధిపొందుతున్నారు. టిడిపి అయినందువల్ల లబ్ధి పొందలేదని ఎవరైనా ముందుకు వస్తే, దానికి బాధ్యులైన వారిపై ఖచ్చితంగా చర్యలు వుంటాయి. రాష్ట్రంలోని ప్రజలందరికీ ఈ ప్రభుత్వం బాధ్యత వహిస్తోంది. సీఎం జగన్ గారు తీసుకుంటున్న ఈ నిర్ణయాల వల్ల దేశంలోనే తన పనితీరుతో అగ్రస్థానంలోకి వస్తున్నారు. మీలాగా ప్రచారం చేసుకోవడం లేదు, అవసరమైన సందర్భంలోనే మాట్లాడుతూ పాలన చేస్తున్నారు. జూమ్‌లో గంటల తరబడి మాట్లాడుతున్నారు. ప్రజలకు భరించలేనంత వికారం పుట్టిస్తున్నారని సజ్జల విమర్శించారు

**.బాబులా వికేంద్రీకరణపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదు**

వికేంద్రీకరణపై ఒక పూర్తి నమ్మకంతోనే సీఎం శ్రీ వైయస్ జగన్ పని చేస్తున్నారు. మధ్యలో చిన్నచిన్న ఇబ్బందులు ఎదురవుతున్నా దానిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు. నిపుణులు, కేబినెట్ సబ్ కమిటి నివేదికలను తీసుకున్నాం. ఒకసారి సెలెక్ట్ కమిటీ అంటాడు, మరోసారి లిటిగెంట్ మాదిరిగా కోర్ట్‌లో పిటీషన్లు వేయిస్తాడు. ఈ మొత్తం వ్యవహారంపై సీఆర్‌డిఎ ప్రాంతంలోని ప్రజలు పట్టించుకోవడం లేదు. రాజధాని వల్ల లబ్ధి పొందాలని అనుకుంటున్న కొద్ది మంది తప్ప ఎవరూ దీనిని ఉద్యమంగా భావించడం లేదు అని సజ్జల అన్నారు.

**కొడాలి నాని ప్రశ్నకు బాబు సమాధానం చెప్పాలి** : పేదలకు ఇళ్ళస్థలాలు ఇవ్వకూడదన్న చోట శాసనసభలు వుండకూడదు అన్న మంత్రి కొడాలి నాని వ్యాఖ్యలకు చంద్రబాబు సమాధానం చెప్పాలి. పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చే అవకాశం లేని చోట రాజధాని అసలే అవసరం లేదు అన్న మంత్రి కొడాలి నాని వ్యాఖ్యలను మేం పూర్తిగా ఏకీభవిస్తున్నాం అని అన్నారు.

**కమ్యూనిస్టులు ఎందుకు నోరు మెదపడంలేదు** : పేదల ఇళ్ళస్థలాల కోసం పోరాటాలు చేసే కమ్యూనిస్ట్‌లు కూడా పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వొద్దని అంటుంటే ఎందుకు నోరు మెదపడం లేదు? చంద్రబాబు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు. రమేష్ హాస్పటల్స్ విషయంలో కింది కోర్ట్, పై కోర్ట్ వేర్వేరుగా ఆదేశాలు ఇచ్చాయి. పది మంది ప్రాణాలు పోతే ప్రాథమిక బాధ్యత రమేష్ హాస్పటల్స్ ది కాదు అని అనడం కూడా దుస్సాహసం అవుతుందని సజ్జల అన్నారు.

**ఆ గనులు బాబు బినామీలవా..** : గొట్టిపాటి రవి, రామారావులకు చెందిన గ్రానైట్ లీజుల్ని చట్ట ప్రకారమే ప్రభుత్వం రద్దుచేసింది. వారి అక్రమాలకు వారు కాదు తాను బాధ్యుడ్ని అని, లేదా ఆ గనులు తన బినామీ గనులని బాబు చెప్పదలచుకున్నారా..? అని ప్రశ్నించారు. నిమ్మగడ్డ రమేష్, డాక్టర్ రమేష్.. ఈ ఇద్దర్ని ఎందుకు వెనకేసుకొచ్చారని నేరుగా మా పార్టీ తరఫున ప్రశ్నిస్తే.. దానికి సమాధానం చెప్పకుండా నేరగాళ్ళను, వ్యవస్థల్లో ఉన్న తన మనుషుల్ని బాహాటంగా బాబు వెనకేసుకొని వస్తూనే ఉన్నారని సజ్జల అన్నారు.

# స్వార్థ ప్రయోజనాల కోసమే వికేంద్రీకరణను అడ్డుకుంటున్నారు

## పరిపాలనా వికేంద్రీకరణకు మద్ధతుగా డా.బి.ఆర్.అంబేడ్కర్, వైయస్ఆర్ విగ్రహాలకు పాలాభిషేకం చేసిన కె.కె.రాజు




కంచరపాలెం : విశాఖకు పరిపాలన రాజధాని రావటంతో కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం అడ్డుకుంటున్న విధానాన్ని నిరసిస్తూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆద్వర్యంలో NH-5, తాటిచెట్లపాలెం కూడలిలో ధర్నా చేసి,భారీ ర్యాలీగావెళ్లి ధర్మానగర్లో ఉన్న డా'' బి.ఆర్ అంబేడ్కర్ మరియు వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పాలాభిషేకం చేసి పులామాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలియజేశారు. అలాగే పరిపాలన వికేంద్రీకరణ జరగాలని తలించి మూడు రాజధానులు ప్రతిపాదించటం జరిగిందని ఈ ప్రతిపాదనను చాలా మంది వారి స్వార్థ ప్రయోజనాల కోసం అడ్డుకుంటున్నారని పరిపాలన రాజధానికి అన్ని విధాలుగా అర్హతగల నగరం విశాఖయె అని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక వర్గ ప్రజలకే కొమ్ము కాస్తూ న్యాయస్థానాల ద్వారా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ప్రతిపక్షాలపై ధ్వజ మెత్తారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను,ప్రజా సంక్షేమ పథకాలను, కుట్ర రాజకీయాలతో అడ్డుకుంటు న్నారన్నారు. విభజన అనంతరం రాష్ట్రంలో మొట్టమొదటి కేబినెట్ సమావేశాలు ఆంధ్ర యూనివర్సిటీ వేదికగా నిర్వహించిన సమయంలో విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తాను అన్న మాట ఏమైంది అని చంద్రబాబును ప్రశ్నించారు. ఆ సమావేశాలలో విశాఖను అభివృద్ధి చేస్తాం అన్నమాట గాలి మాటగానే మిగిల్చారని విశాఖలో కార్యక్రమాలు నిర్వహించే ఒక ఫంక్షన్ వేదిక గా చూశారని అన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు, వార్డు అభ్యర్థులు,వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పెద్దఎత్తున పాల్గొన్నారు.





# సాయినార్ బాధితులకు చెక్కులు పంపిణీ

## పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

### రూ.50 లక్షల చెక్కులను అందించిన మంత్రి



విశాఖపట్నం : పరవాడ సాయినారు లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీలో జూన్ నెలలో జరిగిన విషవాయువు లీక్ సంఘటనకు సంబంధించి చెక్కులను బుధవారం సితమ్మ ధార క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ కంపెనీలు తప్పని సరిగ్గా భద్రత ప్రమాణాలు పాటించాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

సాయినారు లో షిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తూ విషవాయువు లీక్ ఘటనలో నాగేంద్ర రావి మృతి చెందగా ప్రభుత్వం ఎక్స్ గ్రేషియోను ప్రకటించింది.

మృతుల కుటుంబాలకు ఒక్కొరికి రూ.50 లక్షలు ప్రకటించారు. దానికి సంబంధించి మృతుని భార్య విజయలక్ష్మి కి రూ.35 లక్షల చెక్కును తల్లిదండ్రులకు రూ.15 లక్షలు చెక్కును అందజేశారు.ఘటనలో ఇద్దరు మృతి చెందిన విషయం తెలిసిందే. ఒకరికి ఇంతకు ముందే ఎక్సగ్రేషియో సంబందించిన చెక్కులను అందించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.కిషోర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



విశాఖ సితమ్మధారలోని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుని కలసిన జిల్లా రెవెన్యూ అధికారి ఆశాపు ప్రసాద్. ఆశాపు ప్రసాద్ రెవెన్యూ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సారిగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించారు.

# 'ఆళ్ల' ఆధ్వర్యంలో మధర్ థెరిస్సా జయంతి వేడుకలు

## ముఖ్య అతిథిగా సిఐ విద్యాసాగర్





అనకాపల్లి : వైసీపీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు ఆద్వర్యంలో మధర్థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గవరపాలెం రైతు బజారు వద్ద, మధర్థెరిస్సా జయంతిని పురస్కరించుకుని వందమంది పారిశు ధ్యకార్మికులకు శానిటైజర్లు, మాస్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి కోవిడ్ ఇన్చార్జ్ సిఐ విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతులమీదుగా పంపిణీ చేసారు. ముందుగా మధర్థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈసందర్భంగా సిఐ విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మధర్ థెరిస్సాను ఆదర్సంగా తీసుకోవాలని అన్నారు. కరోనా నేపద్యంలో ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశు భ్రత అలవరుచుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ సామాజిక దూరం పాటించాలని అన్నారు. అలాగే పారిశుద్యకార్మికులు సేవలను కొనియాడారు. మధర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని, ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ఆళ్ల నాగేశ్వరరావును అభినందించారు.

ఆళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు గుడివాడ అమర్నాధ్ ప్రోత్సాహంతో పట్టణ అద్యక్షులు మందపాటి జానకిరామరాజు సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహంచడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో శానిటేరి సూపర్వైజర్ పళ్లా శ్రీనివాసరావు శానిటరి ఇన్స్పెక్టర్ మాణిక్యాలరావు, వైసీపీ నాయకులు పెతకంశెట్టిగోపీ, విల్లూరి ప్రసాద్, బి. నారాయణరావు, దాడి నాయుడు, దొడ్డి జగన్, నిఖిల్, మణికంట ప్రసాద్, ఆళ్ల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# జమ్మూలో దివ్యక్షేత్రం నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన టీటీడీ ఛైర్మన్



జమ్మూ / తిరుపతి : జమ్మూలో టిటిడి నిర్మించ తలపెట్టిన దివ్యక్షేత్రం ( శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం) స్థలాన్ని టిటిడి ఛైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి బుధవారం పరిశీలించారు. అక్కడ ఆలయ నిర్మాణానికి భూమి కేటాయిస్తామని ఆ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ముందుకు వచ్చింది. దివ్యక్షేత్రం నిర్మాణానికి పాలక మండలి ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో వైవి సుబ్బారెడ్డి బుధవారం జమ్ముకు వెళ్లి ఆలయ నిర్మాణం స్థలాన్ని పరిశీలించారు.

త్వరలోనే టిటిడి ఇంజనీరింగ్ అధికారుల బృందాన్ని పంపి సమగ్ర నివేదిక అందించాలనిఆదేశిస్తామని ఛైర్మన్ అక్కడి అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జమ్మూ కలెక్టర్ సుష్మా చౌహాన్, జిల్లా అభివృద్ధిఆదనపు కమిషనర్ రమేష్ చందర్, అడిషనల్ డిప్యూటి కమిషనర్ శ్యాం సింగ్, అసిస్టెంట్ కమిషనర్ జనరల్ రాకేష్ దూబే, వైష్ణోదేవి ఆలయ బోర్డ్ సిఈఓ రమేష్ కుమార్, అదనపు సిఈఓ వివేక్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో 32 లక్షలు దాటిన కరోనా కేసులు

న్యూఢిల్లీ: దేశంలో కరోనా తీవ్రత కొనసాగుతున్నది. గత వారం రోజులుగా ప్రతిరోజు 60 వేలకు పైగా పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. దీంతో దేశంలో కరోనా కేసులు 32 లక్షలు దాటాయి.

దేశవ్యాప్తంగా గత 24 గంటల్లో కొత్తగా 67,151 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కరోనా కేసుల సంఖ్య 32,34,475కు చేరింది. ఇందులో 7,07,267 యాక్టివ్ కేసులు నమోదవగా, 24,67,759 మంది బాధితులు కోలుకున్నారు.

60 వేలకు చేరిన మృతులు

నిన్న ఉదయం నుంచి ఈ రోజు ఉదయం వరకు కొత్తగా 1059 మంది కరోనావల్ల మృతిచెందారు. దీంతో కరోనా మృతుల సంఖ్య 59,449కు పెరిగిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

నిన్న ఒక్కరోజే 8,23,992 మందికి కరోనా పరీక్షలు నిర్వహించామని భారతీయ వైద్య పరిశోధనామండలి వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఆగస్టు 25 వరకు మొత్తం 3,76,51,512 నమూనాలను పరీక్షించామని తెలిపింది.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com